ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 23.07.2024 | సంపుటి : 11 సంచిక : 13 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



## నేటి నుంచి.. సభాపర్వం

### అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం

- ఆగస్టు 2 వరకు కొనసాగే అవకాశం
- పోలీసుల మూడంచెల భద్రతతో నిర్వహణ
- అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న విపక్షాలు
- హామీల అమలుతో ధీమాలో రాష్ట్ర ప్రభుత్వం
- రేపటి నుంచి శాసనమండలి సమావేశాలు


**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. మూడంచెల భద్రతతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మంగళవారం నుంచి శాసనసభ సమావేశాలు మొదలవుతుండగా, బుధవారం నుంచి శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. అసెంబ్లీ సమావేశాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా పోలీస్ శాఖ పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసింది. సమావేశాలు జరిగేటప్పుడు వివిధ వర్గాలు ఆందోళనలు చేసే అవకాశం ఉండటంతో గన్‌పార్క్ వద్ద, అసెంబ్లీ ప్రవేశ ద్వారాల వద్ద, అసెంబ్లీ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో పోలీసులు మొహరించనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు సివిల్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా బందోబస్తు నిర్వహిస్తారు. పాస్‌లు లేకుండా ఎవరినీ అనుమతించేది లేదని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాస్‌లు ఉన్నా కూడా తనిఖీలు నిర్వహించిన తర్వాతే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి ఇస్తారని అధికారులు తెలిపారు. మొదటి రోజున ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లాస్య నందితకు సభలో నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగే అవకాశం ఉంది. ఆ తర్వాత అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చ చేపట్టాలి? తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. వచ్చే నెల రెండో తేదీ వరకు ఈ అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నారు. ఈ సమావేశాలు ఎప్పటి వరకు జరుగుతాయన్నది రేపటి బీఏసీ

మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళనకు సహకరించండి

### నదీశుద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించండి • రాష్ట్రానికి రావాల్సిన నిధులివ్వండి

- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసి కోరిన సీఎం రేవంత్
- జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల చేయండి
- గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించే అవకాశం కల్పించండి
- పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి
- హర్‌దీప్‌సింగ్‌పూరీ, జోషిలకు ముఖ్యమంత్రి వినతి



**ఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్. పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి

మిగతా 2లో..

## కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటి

రాహుల్,ఖర్గే,ప్రియాంకలతో సమావేశం

నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి చర్చ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజిబిజిగా గడుపుతున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని

మిగతా 2లో..



## ఆరోగ్యశ్రీ ప్రక్షాళన

ధరలు సవరించిన రాష్ట్ర ప్రభుత్వం

కొత్తగా 163 చికిత్సల చేరిక

**హైదరాబాద్(జనంసాక్షి)** తెలంగాణలో ఆరోగ్యశ్రీ చికిత్సల ధరలను ప్రభుత్వం సవరించింది. 1375 ప్యాకేజీల ధరలను సవరిస్తూ జీవో 30ని విడుదల చేసింది. మిగిలిన 297 ప్యాకేజీ ధరల్లో మార్పు లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోలో పేర్కొంది.



## లీకేజీపై లొల్లి లొల్లి

నీట్ వ్యవహారంపై లోక్‌సభలో దుమారం

పరీక్షల విధానం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారింది

అధికారపక్షాన్ని నిలదీసిన విపక్షనేత రాహుల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజే 'నీట్' పేపర్ లీక్ అంశంపై అధికార

మిగతా 2లో..

## 6.5 వృద్ధిరేటుగా ఆర్థిక అంచనా



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్ర బడ్జెట్ 2024..ప్రవేశపెట్టే ముందు.. ఆర్థిక సర్వేను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. తేదీ లోక్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చాలా కీలకమైన అంశాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనా. మార్కెట్ అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయని.. అందుకు తగ్గట్టుగా రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. అయినా వృద్ధి రేటును కొనసాగుతుందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం.. ధరల సూచి 4.5 శాతంగా ఉంటుందని.. 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించటమే లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.దేశంలోని ప్రజలు 54 శాతం వ్యాధులు, రోగాలకు కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే కారణం అని.. ఈ విషయంలో మార్పు అవసరం అని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. సమతుల్యమైన ఆహారం, నాణ్యమైన ఆహారం వైపు మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక సర్వే చెబుతోంది. చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. దీని వల్ల దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతులు పెంచటానికి ఈ పెట్టుబడులు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. .ప్రభావం ఉద్యోగులు, కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. పప్పు ధాన్యాల లోటు కొనసాగటం వల్ల..

మిగతా 2లో..



## సభాసమయాన్ని విపక్షాలు వృథా చేస్తున్నాయ్..

సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకునే యత్నాలు

బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాలి .. మోడీ ఆకాంక్ష

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తరువాత ఎన్డీయే సర్కార్ తొలి బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టబోతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ

మిగతా 2లో..

## బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వలేం

చేతులెత్తేసిన కేంద్రం


ఇంకా సంకీర్ణంలో కొనసాగుతారా!.. ఆర్‌జేడీ ఎద్దేవా



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ).. బిహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బిహార్‌తో పాటు వెనకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా..? అని జేడీయూ ఎంపీ రామ్‌ప్రిత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. దీనికి ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ

మిగతా 10లో..

## వణికిస్తున్న వరద



### ఉప్పొంగుతున్న గోదావరి,కృష్ణా నదులు

భద్రాచలం వద్ద 49 అడుగులకు పైగా నీటిప్రవాహం

మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం

నదీ పరీవాహకాల్లోని ప్రాజెక్టుల్లో జలకళ

- భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
- సహాయక చర్యలకు సిద్ధంగా అధికారయంత్రాంగం
- పలు గ్రామాల రాకపోలకు అంతరాయం
- సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం
- మేడిగడ్డకు భారీగా వరదనీరు రాక
- 8,68,850 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 85 గేట్లు ఎత్తి దిగువకు విడుదల
- వరదల పరిస్థితిపై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్, భద్రాచలం,మహదేవపూర్:(జనంసాక్షి):** రాష్ట్రంలో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధాన నదులు కృష్ణా, గోదావరులు పొంగుతున్నాయి. ప్రధానంగా గోదావరికి వరద పోటెత్తుతోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత మూడు రోజులుగా ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుల నుంచి వరద వచ్చి చేరుతోంది. తెలంగాణలోని గోదావరి పరీవాహకం లోనూ భారీ వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని, ముర్రేడు, కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ-అన్నారం బ్యారేజీల మధ్య వాగుల నుంచి పెద్దఎత్తున వరద వచ్చి గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో ప్రవాహం పెరుగుతోంది. మేడిగడ్డ వద్ద 5.52 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. అన్నారం బ్యారేజీకి 16,850 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో 66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో

మిగతా 2లో..



## మే 4కు ముందే లీకేజీ జరిగుండొచ్చు

సీజేఐ అనుమానం • పరీక్షలో ఒకే ప్రశ్నకు రెండు సమాధానాలు

దీనిపై నిపుణులతో నేడు సమాధానం ఇవ్వాలన్న సుప్రీం

నీట్ అవకతవలకపై ధర్మాసనం విచారణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నీట్-యూజీ 2024 పరీక్ష పత్రం లీకేజీ, అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా నీట్- యూజీ పరీక్షలో వచ్చిన ఓ ప్రశ్న విషయంలో తీవ్ర చర్చ జరిగింది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఇచ్చారని, మార్కులు మాత్రం ఒక్కదానికే వేశారంటూ పిటిషనర్లు వాదించారు. దానికి మార్కులు ఇచ్చినా, ఇవ్వకపోయినా

మిగతా 2లో..

## నూతన న్యాయ చట్టాలపై మీ వైఖరేంటి?

ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ నేత కేటీఆర్ లేఖ

2లో

## రేసు రసవత్తరం..

### అమెరిక అధ్యక్ష రేసులోకి అనూహ్యంగా మిచెల్ ఒబామా



- ఒబామా సతీమణి ఎంట్రీతో ఆసక్తికరంగా మారిన ఎన్నికలు
- కమలా హారిస్‌కు మద్దతు తెలిపిన అధ్యక్షుడు జోబైడెన్
- తొలిసారి రేసులో భారత సంతతి అమెరికా మహిళ

**న్యూయార్క్,జూలై22(జనంసాక్షి):** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఆసక్తికరంగ ఆమారబోతున్నాయి. ట్రంప్‌కు పోటీగా మారోమారు బరిలిలో నిలవాలనుకున్న ప్రస్తు అధ్యక్షుడు జో బైడెన్ బరినుంచి తప్పుకున్నారు. తన మద్దతును ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ప్రకటించారు. అనూహ్యంగా ఇప్పుడు తెరపైకి మాజీ అధ్యక్షుడు ఒబామా సతీమణి మిషెల్ ఒబామా పేరు కూడా వచ్చింది. భారతీయ మూలాలున్న కమలా హారిస్ అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచినట్లు వార్తు రావడం, మిషెల్ కూడా రంగంలోకి వచ్చినట్లు తేలడంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ 2024 అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని నిర్ణయించగా, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌కి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. 81 ఏళ్ల బైడెన్ వయోభారంతో, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దేశ ప్రయోజనాల కోసం తాను పోటీ నుంచి తప్పు కొంటున్నట్లు ప్రకటించారు. డెమొక్రాట్ల సీనియర్ల ఒత్తిడిని గౌరవిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. అయితే డెమొక్రాట్ల నుంచి కమలా హారిస్‌కే అనూహ్యమైన మద్దతు లభిస్తోంది. కాలిఫోర్నియాలోని జమైకా-అమెరికన్ ప్రొఫెసర్ డోనాల్డ్ జె హారిస్, తమిళ జీవశాస్త్రవేత్త శ్యామాల గోపాలన్ దంపతులకు కమలా దేవి హారిస్1964 అక్టోబర్ 20న జన్మించారు. కమలా హారిస్ భారత సంతతి మహిళగా గుర్తింపు పొందారు. అయితే ఆమె తల్లిదండ్రులు కొన్నాళ్లకే విడాకులు తీసుకున్నారు. అనంతరం

మిగతా 2లో..



## కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటి

కలిశారు. ఆ తరవాత కాంగరెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపదాస్ మున్షీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియాంక, ఖర్గేలతతో సమావేశం అయ్యారు. నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీకానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ అంశాలను వివరించడంతోపాటు.. రైతు రుణమాఫీ, రాష్ట్ర బడ్జెట్ సెషన్ లో ఉండబోయే కీలక అంశాలను వివరించే చాన్స్ ఉంది. అలాగే ఈ నెలాఖరులో వరంగల్ లో రైతు కృతజ్ఞత సభను నిర్వహిం చే అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సభకు రాహు ల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినందున.. ఢిల్లీ పర్యటనలో రాహుల్‌ను కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిసింది. అగ్రనేతలతో భేటీకి ముందు కేసీ వేణుగోపాల్ తో రేవంత్ భేటీ కానున్నారు. ఈ సమావేశంలో పీసీసీ కొత్త చీఫ్ నియామకం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చించనున్నారు. ఢిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సం బంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్ చేయనున్నారు. ఇందులో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నట్లు సీఎంవో వర్గాల ద్వారా తెలిసింది.

## 6.5 వృద్ధిరేటుగా ఆర్థిక అంచనా

దిగుమ తులు తప్పవు అనేది స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. దేశంలోని బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు అద్భుత మైన పనితీరు చూపించటంతో.. ఆర్థిక ఒడుదుడు కులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు, దేశంలోని క్లిష్టమైన ఆర్థిక రంగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే స్థానిక ఉత్పత్తులు, వినియోగం ద్వారానే అడ్డుకట్ట వేయొచ్చని అభిప్రాయపడింది ఆర్థిక సర్వే. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభ లో ప్రవేశపెట్టారు.బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవే శపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది. భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్‌లది కీలకపాత్ర. భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే అభిప్రాయం.

## లీకేజీపై లొల్లి లొల్లి

పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. పేపర్ లీక్ అనేది తీవ్రమైన సమస్య అని, దీనికి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దేశంలో పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారిందన్నారు. డబ్బున్నోళ్లు విద్యావ్యవస్థను కొనేస్తున్నారని లక్షలాది మంది ప్రజలు నమ్ముతున్నారని, విపక్షాల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. దీనికి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వానికి ఎలాంటి దాపరికారాలు లేవని అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో 'నీట్' పరీక్షా పత్రం లీకేజీ అంశాన్ని రాహుల్ లేవనెత్తుతూ, పేపర్ లీక్‌పై మంత్రి తనను తప్ప అందరినీ నిందించారని అన్నారు. 'నీట్' విషయంలోనే కాకుండా మన పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉందని యావద్దేశానికి స్పష్టంగా అర్థమైందని, అయితే మంత్రి మాత్రం తనను తాను మినహాయించుకుని అందరినీ నిందించారని అన్నారు. అసలిక్కడ ఏమి జరుగుతోందో దాని మౌలిక సూత్రాలను కూడా ఆయన అర్థం చేసుకున్నట్టు తనకు అనిపించడం లేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తూ, ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని అన్నారు. కొన్ని సెంటర్లలో 2000 మందికి పైగా పాసయ్యారని, విద్యాశాఖ మంత్రి ఇక్కడ ఉన్నంతవరకూ విద్యార్థులకు న్యాయం జరగదని అన్నారు.నీట్ ప్రశ్నాపత్నం లీకేజీ వ్యవహారంపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వం ఏదీ దాచిపెట్టడం లేదని, నిజానిజాలను సుప్రీంకోర్టుకు తెలియజేసిందని, ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టు విచారణలో ఉందని చెప్పారు. కోర్టు ఇచ్చే ఆదేశాల గురించి మనం ఎదురుచూద్దామని చెప్పారు. ఈ ఏడాది మే 5న నీట్-యూజీ పరీక్ష జరిగినప్పుడు పాట్నాలో పేపర్ లీక్ చోటుచేసుకోవడం మినహా గత ఏడేళ్లలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేవన్నారు. ప్రస్తుతం నీట్ పేపర్ లేకేజీ వ్యవహారంపై సీజేఐ నేతృత్వంలో విచారణ జరుగుతున్నందున వాస్తవాలన్నీ బయటకు వస్తాయని చెప్పారు. ఎన్‌టీఏ ఏర్పాటు చేసినప్పటి నుంచి 240కి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 5 కోట్ల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 4.5 కోట్ల మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే.. విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. 'గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్‌లీక్‌ల విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. ఇదిలాఉంటే.. కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన

## మూసీ ప్రక్షాళనకు సహకరించండి





నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుం దన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ ,ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు. పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి...ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు. అందువలన బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## మే 4కు ముందే లీకేజీ జరిగుండొచ్చు

మెరిట్ లిస్టు మారే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం.. సదరు ప్రశ్నకు సరైన సమాధానం కోసం సంబంధిత సబ్జెక్టుకు చెందిన ముగ్గురు నిపుణులను ఏర్పాటు చేసి, మంగళవారం మధ్యాహ్నం 12 గంటలలోపు దానిపై సమాధానం సమర్పించాలని ఐఐటీ- ఢిల్లీ డైరెక్టర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. అంతకుముందు ఇదే అంశంపై వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. మే 4కు ముందే పేపర్ లీక్ అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. బిహార్ పోలీసుల దర్యాప్తు నివేదికను ప్రస్తావిస్తూ.. స్ట్రాంగ్ రూమ్ నుంచే ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా? అని ప్రశ్నించింది. ఈసందర్భంగా నిందితులకు మే4వ తేదీ రాత్రి గుర్తుంచుకోవాలని చెప్పారంటే.. లీక్ ఆ తేదీ కంటే ముందే జరిగి ఉండొచ్చని సీజేఐ డీవై చంద్రచూడ్ అనుమానం వ్యక్తంచేశారు. అలా అయితే.. స్ట్రాంగ్ రూమ్ వాలెట్‌లో ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా.. అని ప్రశ్నించారు. బిహార్ పోలీసుల దర్యాప్తు రిపోర్టును ఉటంకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు పిటిషనర్ల పక్షాన వాదిస్తున్న న్యాయవాది నరేందర్ హుడా తన వాదనలు వినిపిస్తూ..161 వాంగ్మూలాలు పేపర్ లీక్ మే 4వ తేదీ కంటే ముందే చోటుచేసుకొందని బలంగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. బిహార్ పోలీసుల రిపోర్టు ప్రకారం సంబంధిత బ్యాంకుల్లో ప్రశ్నపత్రాలను డిపాజిట్ చేయటానికి ముందే లీకైందని పేర్కొన్నారు. మే 3వ తేదీ లేదా అంతకంటే ముందే పేపర్ బయటకు వెళ్లిండొచ్చని పేర్కొన్నారు. ఇదేదో 5-10 మంది విద్యార్థుల కోసం చేసిన లీకేజీ కాదని హుడా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.


## నేటి నుంచి సభాపర్వం


సమావేశంలో అధికారికంగా నిర్ణయం తీసుకున్న తర్వాత వెల్లడించనున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి శాసన సభాపక్షం మంగళవారం సమావేశం కానుంది. శాసనసభ వాయిదా పడిన అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం బీఆర్‌ఎస్‌ఎల్పీ భేటీ జరగనుంది. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, కార్యాచరణపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.మరోవైపు బీజేపీఎల్పీ నేడు సమావేశమైంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు, అనుసరించాల్సిన ఎత్తుగడలపై ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ హాజరై, శాసన సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేలా మార్గ నిర్దేశనం చేశారు.

## నూతన న్యాయ చట్టాలపై మీ వైఖరేంటి?

హైదరాబాద్(జనంసాక్షి): దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయి. నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు.ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తు న్నారు. నూతన చట్టాలపైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోపాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న తెలంగాణ గడ్డపైన నిరంకుశ, నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యథాతథంగా అమలు చేయడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమా? లేక తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా అనే విషయాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టం చేయాలని అన్నారు.

## వణికిస్తున్న వరద





నీటిని విడుదల చేస్తున్నారు. ఇంద్రావతి కలిసిన అనంతరం సమ్మక్క బ్యారేజీ వద్ద 8.23 లక్షల క్యూసెక్కులు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ఆనకట్ట వద్ద 9.01 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి(43 అడుగులు)ని నది దాటింది. నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గకపోవడంతో మరికొంత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శ్రీరామసాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి 18,518 క్యూసెక్కుల వరద చేరుతోంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి జలాశయంలో ఆదివారం ఉదయం నాలుగు వరద గేట్లు ఎత్తారు. మధ్యాహ్నానికి వరద తగ్గడంతో ఒక గేటు మూసేసి మూడు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు. కృష్ణా నదిలో ఎగువన వరద పెరుగుతోంది. కర్ణాటకలో ఆలమట్టి, నారాయణపూర్ జలాశయాల కింద అప్రమత్తత ప్రకటించారు. ఆదివారం సాయంత్రానికి ఎగువ నుంచి భారీ ప్రవాహాలు వస్తుండటంతో ఆలమట్టి నుంచి దిగువకు 1.50 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలను ప్రారంభించారు. ఇది మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కర్ణాటక జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. నారాయణపూర్ నుంచి 25 గేట్లు తెరిచి 1.45 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో జూరాలకు వరద పెరిగింది. ప్రాజెక్టు 22 గేట్లను తెరిచారు. శ్రీశైలం జలాశయం వద్ద 96 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది పరీవాహకంలోని లోతట్టు ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని పరీవాహక జిల్లాల కలెక్టర్లను రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వరద పరిస్థితులపై ఆదివారం హైదరాబాద్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం**

రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అనేకప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది.పంటలు నీటమునిగాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో 14 సెం.మీ. వర్షం కురిసింది. గోదావరి ఉగ్రరూపం దాల్చి.. భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చింది. దీంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఈ సీజన్‌లో తొలిసారిగా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పశువుల కాపరి పంతంగి లక్ష్మయ్య(55) ఆదివారం భారీ వర్షానికి తడిసి.. చలి తీవ్రతకు మృతి చెందారని స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు.

**భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతం**

భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ఉరుకులు పెడుతున్నది. సోమవారం ఉదయం 49.80 అడుగులకు చేరింది. అయితే ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది. సోమవారం నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదారమ్మ మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మిటర్లు కాగా, ప్రస్తుతం 15.130 మిటర్లు వుంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రతగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.భద్రాద్రి జిల్లాలో ఉన్న రెండు ప్రాజెక్టులకు వరద నీరు చేరింది. కిన్నెరసానిలో 16 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదలిపెట్టారు. 407 అడుగుల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 403.30 అడుగులు నీటిమట్టం ఉంది. సాయంత్రానికి ఆరు గేట్లు ఎత్తివేశారు. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లను ఎత్తి 92,121 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. గోదావరి వరద ప్రభావం వల్ల అక్కడ ఈతవాగు పొంగడంతో గుంపల్లి చర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పర్ణశాలలో సీతవాగు పొంగి ప్రవహిస్తోంది.

**మేడిగడ్డకు భారీగా వరదనీరు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద ప్రవాహం పోటెత్తుతోంది. తెలంగాణతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండటంతో గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సోమవారం బరాజ్ ఇన్‌ఫ్లో 8,68,850 క్యూసెక్కులకు పెరిగింది. బ్యారేజీలో 85 గేట్లు ఎత్తి 8,68,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా అన్నారం బరాజ్‌కు 17,200 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. భారీ వర్షాల నేపథ్యంలో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులు జలకళలను సంతరించుకుంటున్నాయి. వరద నీటి తీవ్రతకు పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కాగా, ములుగు జిల్లాలో కురిసిన వర్షాలకు రాళ్లవాగు ప్రవాహానికి బండారు పల్లి వద్ద రహదారి కొట్టుకు పోయింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సభాసమయాన్ని విపక్షాలు వృథా చేస్తున్నాయ్

మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు విలువైన సమయాన్ని ప్రతిపక్షాలు వృథా చేస్తున్నాయని ఆయన విమర్శించారు.'నేను బరువెక్కిన హృదయంతో చెబుతున్నా... కొందరు ఎంపీలు, ఇతరులను తమ నియోజకవర్గ సమస్యలపై సభలో మాట్లాడే సమయం ఇవ్వకుండా చేస్తున్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలి. సభలో నిరసనలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా నిశ్శబ్దం చేసేందుకు ప్రయత్నించారని మోదీ అన్నారు. ఇదివరకు జరిగిన సభల్లో రెండున్నర గంటలు నాపై ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు మాట్లాడాయి. ప్రజాస్వామ్య సంప్రదాయాల్లో ఇలాంటి వ్యాఖ్యలకు తావుండదు. వీటన్నింటినీ దేశం నిశితంగా పరిశీలిస్తోంది.

## రేసు రసవత్తరం..

కమలా తన తల్లితో కలిసి జీవిస్తున్నారు. ఆమె తన బ్యాచిలర్ డిగ్రీ కోసం చారిత్రాత్మక ఆల్ బ్లాక్ కళాశాల అయిన హోవార్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. కమలా హారిస్ పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్రంలో చేరారు. 1990 లో బార్ అసోసియేషన్ సభ్యురాలిగా మారి, అదే ఏడాది కాలిఫోర్నియాలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ అటార్నీగా వృత్తిని ప్రారంభించారు. 2003లో శాన్?ఫ్రాన్సిస్కో డిస్ట్రిక్ట్ అటార్నీగా ఎన్నికయ్యారు. 2007 చివరలో, అప్పటికే జిల్లా న్యాయవాదిగా పనిచేస్తూ.. అధ్యక్ష బరిలో నిలిచిన బరాక్ ఒబామాకు మద్దతు తెలిపారు. ఒబామా అధ్యక్షుడైన తర్వాత 2010లో ఒకసారి, 2014లో మరోసారి అటార్నీ జనరల్‌గా విధులు నిర్వహించారు. 2017లో ఆమె తన స్వరాష్ట్రం నుంచి జూనియర్ యూఎస్ సెనేటర్ అయ్యారు. ఆరోగ్య సంస్కరణలు, పన్ను,వలసదారులకు పౌరసత్వం, తుపాకీ నియంత్రణ చట్టాల మీద ప్రచారాలతో ఆమె పేరు ప్రపంచ వ్యాప్తంగా ఒక్కసారిగా మార్మోగిపోయింది. సెనేట్‌లో పనిచేసిన రెండో ఆఫ్రికన్ అమెరికన్, తొలి ఆగ్నేయా సియా మహిళగా గుర్తింపు పొందారు. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన కమలా హారిస్, జో బైడెన్‌కు మద్దతుగా రేసు నుంచి తప్పుకు న్నారు. అనంతరం ఆయన పాలనలో వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా అమెరికా అధ్యక్ష బరిలో దిగుతున్నారు. ఆగస్ట్‌లో జరగనున్న ఈవెంట్‌లో డెమొక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. ఈ నామినేషన్‌లో గెలిస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న తొలి భారత సంతతి మహిళగా కమలా హారిస్ చరిత్ర సృష్టిస్తారు.అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధిస్తే, దేశానికి మొదటి భారతీయ సంతతి మహిళ అధ్యక్షురాలు కాగలరు. 'అమెరికా అధ్యక్ష రేసులో నిలిచేందుకు అధ్యక్షుడి ఆమోదం పొందడం గౌరవంగా ఉంది,' అని కమలా పేర్కొన్నారు. జో బైడెన్ కన్నా కమలా హారిస్‌ను ఓడించడమే చాలా సులభం అని ట్రంప్ వ్యాఖ్యానించడం తో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. వైట్ హౌస్ రేసు నుండి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసిం చారు. బైడెన్ తీసుకున్న నిర్ణయం దేశంపై ఆయనకున్న ప్రేమను చాటుతోందని ఒబామా వ్యాఖ్యానించారు. రెండోసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయనకు అన్ని అర్హతలు ఉన్నాయని.. అయినప్పటికీ ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా బైడెన్ అంతర్జాతీయ వేదికపై అమెరికా గౌ ప్పతనాన్ని ఇనుమడింపజేశారని, నాటోను పునరు జ్జీవింపజేసినట్లు తెలిపారు.ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఏకం చేశారన్నారు. అయితే రానున్న రోజుల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని, అధ్యక్ష అభ్యర్థి ఎంపికలో డెమొక్రటిక్ పార్టీ ఆచితూచి అడుగులు వేయాలని అప్రమత్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ని అధ్యక్ష బరిలో నిలపాలని ఆ పార్టీ ఆలోచిస్తున్నా.. ఒబామా ఈ అంశాన్ని లేవనెత్తకపోవడం, అభ్యర్థి ఎంపికలో జాగ్ర త్తలు తీసుకోవాలని అనడం పార్టీలో చర్చనీయాంశం అవుతోంది.

# నూతన అవిష్కరణలకు వరంగల్ జిల్లా వేదిక కావాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..



**వరంగల్ ప్రతినిధి, జూలై 22 (జనంసాక్షి)** : నూతన అవిష్కరణలకు వరంగల్ జిల్లా వేదిక కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, కాలేజి యువకులు, ఆవిష్కరణ మీద ఆసక్తి ఉన్నటువంటి వారు వారి ఆవిష్కరణ లు మూడు నిమిషాలు వ్యవధిలో వీడియో తీసి దిగువ తెలిపిన సెల్ నెంబర్కు 9100678543 వాట్సాప్ చేయాలని తెలిపారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు, పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఆ యొక్క ఇన్నోవేషన్ను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు సెలెక్ట్ చేసి స్వాతంత్ర దినోత్సవం నాడు పెరేడ్ గ్రౌండ్లో వారి ఇన్నోవేషన్ ప్రదర్శనకు అవకాశం ఇస్తారు ఈ అవకాశం గ్రామ, పట్టణ, మండల , జిల్లా పాఠశాల విద్యార్థులు, గైడ్ టీచర్ సహకారంతో మంచి ఇన్నోవేషన్స్ జిల్లా నుంచి రాష్ట్రానికి పంపి మన జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్ పి సీఈవో రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి , ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా సైన్స్ అధికారి ,జిల్లా కోఆర్డినేటర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పొంగులేటికి మంత్రిగా కొనసాగే హక్కు లేదు

- రాఘవ కంపెనీ కుంభకోణంపై ఏలేటి ఆరోపణలు

**హైదరాబాద్, జూలై 22 (జనంసాక్షి)** : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కంపెనీపై భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి ఆరోపణలు చేశారు. యూరో ఎగ్జిన్ బ్యాంక్ కుంభకోణంలో రాఘవ కంపెనీ భాగస్వామి అని అన్నారు. పొంగులేటికి మంత్రిగా కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించి మోసానికి పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలోని బ్యాంకుల జాబితాలో యూరో ఎగ్జిన్ బ్యాంకు లేదని, ఆ బ్యాంకు గ్యారంటీలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కుంభకోణంలోని గుత్తేదారుల పేర్లు త్వరలోనే బయటపెడతానన్నారు.చట్టాలను దుర్వినియోగం చేసి లబ్ది పొందిన గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని భారీ గుత్తేదారులు ఈ కుంభకోణంలో భాగస్వాములయ్యారు. బ్యాంక్ గ్యారంటీలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను లేవనెత్తుతాం. రూ.6వేల కోట్లు ఎవరెవరికి ఇచ్చారో ప్రజలముందు పెట్టాలని ఏలేటి డిమాండ్ చేశారు.

# మమ్మల్ని పట్టించుకోండి

- అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులు మొర
- కనీస వసతులు సౌకర్యాలకు ఆమడ దూరం
- వర్షాకాలం వచ్చిందంటే బాధలు వర్ణనాతీతం
- క్లాస్ రూం, డైనింగ్ హాల్, డార్మెటరీ అన్నీ ఒకే చోట







**భువనగిరి ప్రతినిధి, జూలై 22 (జనంసాక్షి)** : పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సమస్యల వలయంలో అల్లాడుతున్నారు. మా వసతి గృహాన్ని సందర్శించి బాధను తీర్చాలంటూ మొరపెట్టుకుంటున్నారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించేందుకు, ప్రభుత్వం పట్టణ కేంద్రాలలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. తల్లిదండ్రులు లేని అనాధలైన పిల్లలు, ఆర్థిక పరిస్థితి బాగా లేక చదువుకునే అవకాశానికి దూరం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం 2017 సంవత్సరంలో జిల్లా కేంద్రం భువనగిరి లో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ను (యుఆర్ఎస్) ప్రారంభించింది. ఆరో తరగతి నుండి 8వ తరగతి వరకు సుమారు 100 మంది విద్యార్థులకు చేర్చుకుని వారికి వసతి, భోజనం, నాణ్యమైన విద్యను అందించేందుకు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యతగా, తల్లి లేదా తండ్రి లేనివారికి రెండో ప్రాధాన్యతగా, పేద వారికి మూడవ ప్రాధాన్యతగా గుర్తించి పిల్లలను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో చేర్చుకుంటారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రస్తుతం తాత్కాలిక అద్దె భవనంలో సమస్యలతో వలయంలో కొనసాగుతోంది. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభమై 8 సంవత్సరాలైనా స్వంత భవనం ఏర్పాటుకు నోచుకోలేకపోవటం , పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అరకొర సౌకర్యాలతో, నానా ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్యను అభ్యసిస్తున్నారు. సరిపడా తరగతులు, ఆడుకునే ఆటస్థలం లేకున్నా, విద్యార్థులకు సరిపడా టాయిలెట్లు లేకున్నా, ఎవరికీ చెప్పుకోలేక, చిన్న వయసులోని విద్యార్థులు బాధలను దిగమింగుకుంటూ బిక్కు బిక్కు మంటూ విద్యా సంవత్సరాలు పూర్తి చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న కొద్దిపాటి ఖాళీ స్థలంలోనే ఉదయం ప్రార్థన చేయడం, సాయంత్రం ఆ స్థలంలోనే ఆటలు ఆడుకోవడం, స్టడీ అవర్స్ నిర్వహించుకోవడం జరుగుతుంది అంటున్నారు. వర్షాకాలం లో ఉతికిన బట్టలు ఆరబెట్టుకోవడానికి స్థలం లేక గదుల్లోనే ఆరేసుకోవడం, భోజనం చేసి గది పక్కనే వాష్ రూంలు, స్నానపు గదులు ఉండడం వల్ల ఈగలు, దోమలు వ్యాప్తి చెందడంతో విద్యార్థులు వర్షా కాలంలో వచ్చే కాలాల అనుగుణంగా వచ్చే మార్పుతో వ్యాధులకు గురవుతున్నట్లు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. కొందరు విద్యార్థులు వ్యాదులు నయంకాక ఇంటి దారి పడుతున్నారు. దీంతో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుంది. చదువులో వెనుకబడి పోతున్నారు. సమస్యల పద్మవ్యూహం లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు విముక్తి కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తూ మాకు ప్రత్యాన్మయ మార్గం చూపాలి అంటూ అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

**కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్**

స్థానిక శాసనసభ్యుడు, జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులు, వెంటనే భువనగిరి లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి, విద్యార్థుల సమస్యలు యుద్ద ప్రాతిపదికన పరిష్కరించాలని బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు . సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను అన్ని వసతులు ఉన్న ఇతర భవనం లోనికి మార్చాలని, తగిన నిధులు మంజూరు చేసి, నూతన భవనం నిర్మించాలని ఆయన కోరారు.

# దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ప్రణవ్‌బాబు



**వీణవంక, జూలై 22 (జనంసాక్షి)** : వీణవంక మండలంలో ఇటీవల నాలుగు రోజుల నుండి ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు మండలంలో ఆయా గ్రామాలలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను సందర్శించి వొడితల ప్రణవ్ బాబు ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వీణవంక మండలంలోని అచ్చంపల్లి డిబిఎమ్ 6 కాలువను కనపర్తి గ్రామ రోడ్డును పరిశీలించి అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి త్వరగా ప్రతిపాదనలు తయారు చేయాలని గ్రామాలలో అలాగే తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. వారి వెంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్, ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, పత్తి సమ్మి రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, పర్లపల్లి ప్రసాద్, ఏలేటి శ్రీపాల్ రెడ్డి, కామిడి శ్రీపతిరెడ్డి, మ్యాక వీరయ్య, పూర్ణచందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్ల ధర్నా




**నస్పూర్, జూలై 22, (జనంసాక్షి)** : మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.శోభ మాట్లాడారు.గత 19 సంవత్సరాలుగా కనీస వేతనాలు లేక ఆశా వర్కర్ల కుటుంబాలు ఆర్థిక సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆశ వర్కర్లకు సరైన న్యాయం చేయడం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000, పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ 10 వేలు,రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్,లెప్రసీ, పోలియో టీకా,ఎలక్షన్ డ్యూటీ బిల్లులు,ఎగ్జామ్స్ సందర్భంగా పనిచేసిన బిల్లులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడారు.ఆశాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆశాలకు నష్టం కలిగించే పరీక్షలు రద్దు చేయాలని,ఆశాల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని, రాబోయే రోజుల్లో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పద్మ,విజయలక్ష్మి,సునీత,కవిత,సుజాత, అరుంధతి, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జులై 22 (జనం సాక్షి)** : సోమవారం రోజు మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో బారి కేక్ కట్ చేసినారు. అనంతరం పూల, పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మేయర్ వై.సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మామునూర్ కేవీసీలో మిర్చి పంటపై అవగాహన సదస్సు




**వరంగల్, జూలై 22 (జనంసాక్షి)** : కృషి విజ్ఞాన్ కేంద్రం మామునూరు, వరంగల్, కృషి జాగరణ సంస్థ సంయుక్తంగా రంగాపురం గ్రామం మొగుళ్ళ పల్లి మండలం భూపాలపల్లి జిల్లాలో మిర్చి పంట పెంపకంపైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న, భూపాల్ పల్లి వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా హారికల్చర్ అధికారి సంజీవ రావు పాల్గొన్నారు. ముఖ్య అదితిగా పాల్గొన్న డాక్టర్ రాజన్న మాట్లాడుతూ రైతులు దిగుబడి పైన కాకుండా నాణ్యత ప్రమాణాల పైన కూడా అవగాహన కల్గి ఉండాలని వీటికోసం సోలార్ డ్రైర్స్ వాడి ఎండ పెట్టాలని దీని వలన ఇతర దేశాలకు కూడా మిర్చి పంటను ఎగుమతి చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులందరూ సామూహిక సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని అలాగే కలుపు మొక్కలు లేకుండా చేయాలని వీటి ద్వారా వైరస్ తెగుళ్ళు ఎక్కువగా వ్యాపిస్తాయి తెలిపారు. రైతులు , ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేసుకొని మిర్చి పంట నుండి లభలుపొందాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ భూపాల్ పల్లి లో మిరప పంటను ప్రతి సంవత్సరం ఒకే ఏరియా ఎక్కువగా పండిస్తున్నారని దీని వలన ఎండు తెగులు ఎక్కువగా అవుతుందని పంట మార్పిడి కచ్చితంగా చేయాలని సూచించారు.జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవ రావు గారు మాట్లాడుతూ తామర పురుగుల నివారణకు విచక్షణ రహితంగా పురుగు మందులు వాడుతున్నారని, దీని వలన పురుగు కు పురుగు మందులను తట్టుకునే శక్తి తగ్గిపోతుందని తెలిపారు. కృషి జాగరణ రీజినల్ మేనేజర్ మహంతి కృషి జాగరణ సంస్థ గురించి ప్రతి సంవత్సరం ఉత్తమ లక్షాధికారి రైతును సత్కరిస్తారని తెలిపారు. తర్వాత డా. రాజు, డా. సౌమ్య మిరప పెంచుకునే విధానము పైన, చీడ పీడల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి జాగరణ రీజినల్ మంగర్ మహంతి గారు, డా. రాజన్న, జిల్లా వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు ఇద్దరు ఉత్తమ రైతులు శ్రీ. జనార్ధన్ రావు గారిని మరియు శ్రీ. దేవేందర్ రెడ్డి గారిని కండువా కప్పి ఉత్తమ రైతు అవార్డు తో సత్కరించడం జరిగింది. మహీంద్రా మరియు ధనుక ప్రైవేటు లిమిటెడ్ మార్కెటింగ్ మేనేజర్ మరియు రంగాపూర్ మిరప రైతులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ నుండి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా

- 10 గ్రాముల ఎండిఎంఏ సీజ్
- ఇద్దరు నిందితుల అరెస్ట్
- 45 లక్షల విలువ చేసే గసగసాల గడ్డి స్వాధీనం




**మల్కాజిగిరి,జూలై 22 (జనంసాక్షి)** : మధ్యప్రదేశ్ నుండి హైదరాబాదుకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర మారక ద్రవ్యాల ముఠాను ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసుల సహకారంతో జవహర్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. రాజస్థాన్ కు చెందిన ఓం రామ్ కార్పెంటర్ పనిచేస్తుంటాడు ఇతని స్నేహితుడు సన్వాల రామ్ రేయిలింగ్ పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఈజీ గా డబ్బు సంపాదించాలని ఇద్దరు కలిసి మధ్యప్రదేశ్ కు చెందిన వికాస్ నుండి డ్రగ్స్ తక్కువ ధరకు కొని హైదరాబాద్ కు తీసుకొని వస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం అందడంతో వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా మధ్యప్రదేశ్ నుండి లారీలు, బస్సులో, ట్రైన్ లలో ప్రయాణం చేస్తూ హైదరాబాద్ లో వచ్చి మారక ద్రవ్యాలను విక్రయి స్తున్నట్లు విచారణలో తెలిపారు. ఓంమ్ రాం పై రాజస్థాన్ లో డ్రగ్స్ కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు.వారి నుండి 10 గ్రాముల ఎండిఎంఏ,45 లక్షల విలువ చేసే గసగసాల గడ్డి, పదివేల నగదు, వైఫై డాంగిల్ స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులపై ఎన్డిపిఎస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని మరో నిందితుడు వికాస్ పరారీలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.

# నవోదయలో దాశరథి శతజయంతి వేడుకలు



**హైదరాబాద్, జూలై 22 (జనంసాక్షి)** : భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన పోరాటంలో పాల్గొని నిజాంకు వ్యతిరేకంగా కణికల్లాంటి కవితలు రాసిన కవిపుంగవుడు దాశరథి అని విద్యాలయ ప్రిన్సిపల్ ఎం.సత్యవతి అన్నారు. సోమవారం ప్రార్థనా సమావేశంలో దాశరథి చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో శతజయంతి ఉత్సవాలకు నాందిపలికారు. విద్యాలయ తెలుగు అధ్యాపకుడు డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ నిజామాబాద్ జైలు గోడలపై నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని గర్జించిన కవి దాశరథి అని అన్యానరు. అగ్నిధార, రుద్రవీణ లాంటి కావ్యాల్లోని పద్యాలన్నీ దాశరథి ఇక్కడి జైలులో ఉన్నప్పుడు రాసినవన్నారు. అనాథునికి, అగర్భ శ్రీమంతునికి సాగుతున్న పోరును చిత్రీకరించాడన్నారు. సినీగేయాల్లోనూ సాహిత్యపు పరిమళాలను చిత్రీకరించాడన్నారు. సంస్కృతం, ఉర్దూ, తెలుగు, పారసీ, ఆంగ్ల భాషల్లో దాశరథి గొప్ప పండితుడన్నారు. 11వ తరగతికి చెందిన కృష్ణతేజ దాశరథి జీవిత విశేషాలను వివరించగా 8వ తరగతి విద్యార్థినులు తల్లీ భారతి వందనం గేయాన్ని మాస్టర్ కేదార్ ఆ చల్లని సముద్ర గర్భం గీతాన్ని ఆలపించారు. పదో తరగతి తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన గోలిసాహితి, గీతికలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ శ్రీమనుజె.మోహనన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాంకు పోటెత్తిన వరద

- మూడు గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల



**జోగులాంబ గద్వాల, జూలై 22 (జనంసాక్షి)** : కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు 3 గేట్లను అధికారులు ఎత్తేశారు. ఎగువ నుంచి భారీగా వరద పరవళ్లు తొక్కుతుండటంతో ముందస్తుగా సోమవారం సాయంత్రం 3 గేట్లు ఎత్తి వరద నీటిని తుంగభద్ర నదిలోకి విడుదల చేస్తున్నారు. తుంగభద్ర డ్యాంకు 1,01,993 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. అవుట్ ఫ్లో 7,744 క్యూసెక్కులు నమోదైంది. ప్రస్తుతం డ్యాంలో 87.056 టీఎంసీల నీరు నిల్వ ఉండగా.. 1628.09 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1628.09 అడుగులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారీ వరద నేపథ్యంలో ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ప్రాజెక్టు దిగువన ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర డ్యాం గేట్లు తెరవడంతో.. కృష్ణా నదిలోకి వరద పోటెత్తింది. దిగువన ఉన్న శ్రీశైలంకు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.

# ఉద్యమాల సూరీడు కామ్రేడ్ చంద్రశేఖర్



**ఖానాపూర్ జూలై 22 (జనంసాక్షి)** : కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఉద్యమాల సూరీడు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నందిరామయ్య అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనంలో నిర్వహించిన చంద్రశేఖర్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు నిర్వహించారని, 50 సంవత్సరాలు విప్లవ ఉద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగాలు చేశారని అన్నారు. అనేక నిర్బంధాలు పోలీస్ ఎన్కౌంటర్ లు ఎదురుకొన్న ఆయన అఖిలభారత స్థాయిలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించాడని పేర్కొన్నారు. ఆయన ఆశయాల వెలుగులో ప్రతి ఒక్కరు పార్టీ శ్రేణులు బలమైన విప్లవోద్యమం నిర్మించాలని నంది రామయ్య పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర విప్లవ యోధుడు బాలగంగాధరతిలక్



మాతృభూమి స్వేచ్ఛ కోసం పోరాడిన ధీరుడు. "స్వరాజ్యం నా జన్మ హక్కు"అని ప్రజలకు గర్వంగా చెప్పిన వీరుడు. కారాగార బంధనాలు, కఠిన శిక్షలు ఎంతటి కష్టాలు ఎదురైనా స్వాతంత్ర దాహం తనలో మరింత బలంగా ప్రజ్వలించింది. స్వేచ్ఛ కోసం పోరాడేలా ప్రేరేపిస్తూ కలిసికట్టుగా పోరాడితే పూర్ణ స్వరాజ్యం సాధ్యమని ప్రజలలో చైతన్యాన్ని నింపాడు. విద్యా సామాజిక సంస్కరణలకు తన జీవితాన్ని అంకితం చేసిన భారతదేశానికి నిజమైన నాయకుడు.బాల గంగాధర తిలక్ జూలై 23, 1856న రత్నగిరి, మహారాష్ట్రలో జన్మించారు.చిన్నతనంలోనే తేజస్సును చూపించి, గణితం, తత్వశాస్త్రం, న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు.1882లో బొంబాయిలో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు.

**జాతీయవాద ఉద్యమం :** తిలక్ త్వరలోనే భారత జాతీయవాద ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం. గణేష్ ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు వంటి వాటిని నిర్వహించి జాతీయ ఉద్యమంలో నాయకత్వం వహించి ప్రజలను ఏకం చేయటంలో వారిని స్వతంత్ర ఉద్యమం వైపు నడిపించడంలో కీలకపాత్ర వహించారు. ప్రారంభించారు.1880లో "కేసరి" అనే మరాఠీ వార్తాపత్రికను స్థాపించారు, 1885 వ సంవత్సరం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన సంవత్సరమే జాతీయ పార్టీలు క్రియాశీలక పాత్ర వహించారు. 1887లో "మరాఠా" అనే ఆంగ్ల వార్తాపత్రికను స్థాపించారు ఈ వార్తాపత్రికల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పారు."స్వరాజ్యం మా జన్మహక్కు" అనే నినాదంతో ప్రజలను చైతన్యం చేశారు. రాజకీయ కార్యకలాపాలు తిలక్ భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి, దానిలో ప్రముఖ నాయకుడిగా ఎదిగారు.1905లో జరిగిన బెంగాల్ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు."స్వదేశీ" ఉద్యమాన్ని ప్రారంభించి, భారతీయ వస్తువులను కొనుగోలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.1907లో జరిగిన అఖిల భారత మహాసభలో "పూర్ణ స్వరాజ్యం" అనే లక్ష్యాన్ని ప్రతిపాదించారు.

కారాగార జీవితం

తిలక్ తన ప్రజాస్వామ్య వ్యాఖ్యలకు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేక కార్యకలాపాలకు అనేకసార్లు అరెస్ట్ అయ్యారు.1908లో "సెడేషన్ చట్టం" కింద ఆరు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించారు.1914లో మళ్లీ అరెస్ట్ అయి, మండలయ్ జైలుకు బహిష్కరించబడ్డారు. 1916లో హెూమ్రూల్ లీగ్ను స్థాపించి భారతదేశానికి పూర్తి స్వరాజ్యం కోసం పోరాటం చేస్తాడు. 1919లో బహిష్కరణ నుండి విముక్తి పొందిన తిలక్ తిరిగి భారతీయ స్వాతంత్రోద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.1920 ఆగస్టు 1న పుణేలో మరణించారు. తిలక్ వారసత్వం తిలక్ భారతస్వాతంత్రోద్యమంలో ఒక ప్రముఖ నాయకుడు, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాడు."లోకమాన్య" అనే బిరుదుతో గౌరవించబడ్డాడు, అంటే "ప్రజలనాయకుడు".స్వరాజ్యం, ప్రారంభించి భారతీయులు తమ సొంత పాలనను తెచ్చుకోవాలని పోరాటం చేశాడు. బ్రిటిష్ వారు నుండి స్వతంత్రం సాధించటానికి విద్యా ఎంతో అవసరమని భావించి భారతీయ విద్యార్థులకు జాతీయ విలువలను నేర్పించే విద్యావ్యవస్థను ప్రోత్సహించాడు. హిందూ సమాజంలోని దురాచారాలను రూపుమాపటానికి కృషి చేశాడు. బాలగంగాధర్ తిలక్ ఆశయాలు ఆకాంక్షలు నేటికీ మనకు మార్గదర్శకాలు భరతమాత స్వతంత్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.

**(జులై 23 బాలగంగాధర తిలక్ జయంతి సందర్భంగా)**



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# ఇది బడ్జెట్ కాలం! అందరికీ కష్టాలే!

*అవును ఇది బడ్జెట్ కాలం! అందరికీ కష్టకాలమే! ఏదో ఒకటి గారడీ చేసి లెక్కలు ప్రకటించి వెళ్ళిపోతే కుదురదు! ఏపీ, తెలంగాణ లలో గత పాలకులు చేసిన అప్పులు, ఇంతా, అంతా కావు! ఇప్పుడు, ఇప్పటి పాలకులు ప్రకటించిన ఉచితాల తో, ఆ అప్పులు తడిసి మోపెడు అయ్యాయి.కేంద్రం బడ్జెట్, ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగ యువత, అసమానతల నడుమ బతుకు బండి లాగుతున్న మధ్యతరగతి, సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, ఉద్యోగులు, వైద్యం, విద్య సౌకర్యం లకోసం నిర్దేశించే నిధులు, ప్రాజెక్ట్స్ కోసం నిధులు కేటాయించే మూడో సారి పీఎం నరేంద్రమోడీ ప్రమాణం అనంతరం వచ్చే మొదటి బడ్జెట్ ఇదే!బీజేపీ తన మిత్ర పక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం వస్తున్న బడ్జెట్ ఇది! ఇందులో పీఎం మోడీ గతంలోనే ప్రకటించిన, ఆయన రెండు ఏండ్లుగా కసరత్తు చేస్తూ వస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ బడ్జెట్ ఇది!ఇందులో ప్రజా హితం లోని కొత్త, కొత్త సంక్షేమ, అధికార ప్రాజెక్ట్స్, వాటికీ నిధుల కేటాయింపు ఉంటుంది అంటున్నారు.*





**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మరో వైపు బీజేపీ కి మద్దతు నిచ్చి ప్రభుత్వం ఏర్పాటుకు కారణం అయిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కేంద్రం ను ప్రత్యేక ప్యాకేజీ కింద 30,000 కోట్లు ఇవ్వాలని, అడుగుతున్నారు. అలాగే బీజేపీ ప్రభుత్వం కు పూర్తి మద్దతు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు లక్ష కోట్ల ప్యాకేజీ అడుగుతున్నారట!మరో వైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆయా శాఖల కేంద్ర మంత్రుల ను కలిసి నిధులు అడిగారు. ఇంతకు ముందే విపక్ష పార్టీ లు అధికారం లో ఉన్నా బెంగాల్, తమిళనాడు, కేరళ, ఝార్కండ్, సీఎం లు కేంద్రం ను పన్నులలో వాటా బకాయిలను ఇవ్వాలని, డిమాండ్ చేసారు. ఇలా దేశంలో ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం, ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీ కి అన్ని రకాలుగా ఒత్తిళ్ళు ఉక్కిరి బిక్కిరి చేసే పరిస్థితి ఉన్నది.

### అగ్నివీర్ ల సంగతి!

ఇప్పటికే దేశంలోని సైన్యంలో అగ్నివీర్ స్కీమ్ ద్వారా 70 వేల మంది నాలుగు ఏండ్ల ఉద్యోగం చేస్తుండగా, వీరికి గతంలో సైన్యం లో రిక్రూట్ చేసిన మాదిరి 15 ఏండ్ల సర్వీస్ పెన్షన్ తదితర ఇతర సౌకర్యాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ, ప్రతపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు ఇదే అగ్నివీర్ స్కీమ్ లో మరో 50 వేల మంది ని రిక్రూట్ చేసే ప్రక్రియ ను ప్రారంభించనున్నారు. ఇందులో మార్పులు, చేర్పులు చేస్తామని గతంలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రకటించినప్పటికి, అవేమి కనిపించడం లేదు. విపక్షాలు అగ్నివీర్ ల విషయంలో సౌకర్యాలు కల్పించదానికి సంబంధించిన డిమాండ్ ను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వదిలి పెట్టేటట్టు లేదు.

### ముజఫ్ఫర్ నగర్ లో పరిస్థితి?

యూపీ లో కవాడి యాత్ర పేరిట హిందూ, ముస్లిం ల వ్యాపార సంస్థల, చిన్న చిన్న దుకాణాల బోర్డుల మీద ముస్లింల, హిందువుల స్వంతం యజమానుల వ్యక్తి గత పేర్లు డిస్ చేయాలనే ప్లే అత్యంత దారుణమైన, ఒక వర్గం పట్ల విద్వేశభరిత, ఆర్థికంగా దెబ్బ తీయాలనే కుట్ర మీద అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్న తీరు పైనను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిల దీసే అవకాశం ఉన్నది. బీజేపీ కి మద్దతు ఇస్తున్న జయంత్ చౌదరి, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ లాంటి వాళ్ళు కూడ యూపీ ప్రభుత్వం విధానం ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆక్షేపణ తెలిపారు.యూపీ లోని ముజఫ్ఫర్ నగర్ ప్రజలందరూ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు.పశ్చిమ బెంగాల్ లోని కోల్కతా లో జరిగిన ఒక కార్యక్రమం లో పాల్గొన్న అఖిలేష్ యాదవ్ అయితే త్వరలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం కూలిపోనున్నది అంటూ పెద్ద స్టేట్మెంట్ ఇచ్చేసారు. ఈ నేపథ్యంలో పీఎం మోడీ కి ఈ బడ్జెట్ సమావేశాల పద్మ వ్యూహం నుంచి గతంలో 303 సభ్యులు ఉన్న సమయంలో బయట పడిన విధంగా అతి సులువు గా బుల్డోజ్ చేస్తూ బయట పడిన, విపక్షాలనందరిని సస్పెండ్ చేసిన పరిస్థితి కాదిప్పుడు అంటే అతిషయోక్తి కాదు!



# పార్లమెంటులో ఒక్కటై ప్రశ్నించాలి?

అనేక ఉద్యమాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ కు అప్పటి యూ.పి.ఏ ప్రభుత్వం విభజన చట్టంలో అంశాలు రాష్ట్రం విడిపోయిన తర్వాత నేటికి రెండు రాష్ట్రాల విభజన హామీలు నేటికి హమాలు కాలేదు. 2014 లో అధికారంలోఉన్న టి.డీ. పి,2019 లో ఉన్న వై.సి.పి వాటి రాజకీయ ప్రయోజనాలు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విషయంలో ఏమి జరుగలేదు.ప్రత్యేక ప్యాకెజి తోనే సరిపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రత్యేక హెూదా విషయం లో చట్టం తీసుకరాకపోవడం తో అస్పష్టత పెరిగింది.రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు స్వార్థం వీడి విభజన చట్టం లోని ప్రతి ది రెండు రాష్ట్రాలకు రావాల్సిన వాటాలను,సంస్థలను,ఎయిమ్స్, మెడికల్ కాలేజి,స్టీల్ ప్లాంట్ లు రాజకీయ పార్టీలకు అతీతంగా పార్లమెంట్ లో తీర్మానం చేసి స్పష్టం మైన ప్రయోజనాలు రాబట్టాలి.విద్యుత్ బిల్లులు,నది జలాలు,ఇతర పంపకాలు ఒక చట్టపరిధిలో అలసత్వం లేకుండా జరగాలి.ఒకరిపై ఒకరు నిందలు వేసుకోకుండా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కోసం రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు ప్రయత్నించి,విశాఖ కు ప్రత్యేక రైల్వే జోన్ చాలా హామీలు నెరవేర్చుకోవాలి.పోలవరం విషయం లో ఏకాభిప్రాయం కు రావాలి.తెలుగు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఎంపీ బాధ్యత తీసుకోవాలి.బీహార్ రాష్ట్రం ప్రత్యేక హెూదాకు డిమాండ్ చేశారు.టి.డి. పి అధినేత పై ఆదా రపడ్డ ఎన్. డి.ఏ ప్రభుత్వం రాజీ పడకుండా ప్రత్యేక హెూదనే కాదు తెలంగాణలో బలపడలి అనుకుంటున్న మీరు తెలంగాణ కు న్యాయం గా రావాలిసిన వాటి కి మద్దతు తెలుపాలి.రాష్ట్రాలుగా విడిపోయిన తెలుగు ప్రజాలుగా రెండు రాష్ట్రాల న్యాయం అయిన వాటిని హక్కుగా సాధించుకోవాలి.భిక్షగా కాదు.అందుకు ఈ సమావేశాలు ఉథం కావాలి



**ఉమాశేషారావు**
**వైద్య,లెక్చరర్ ఇన్ పాలిటిక్స్**

## ఎవరు...సూత్రధారి..! ఎవరు...పాత్రధారి..!!

ఆ పరమాత్మ నీకు...
నచ్చిన గోమాతనిచ్చాడు
పచ్చగడ్డినిచ్చాడు
పాలకుండనిచ్చాడు
ఇక పాలు
పితకవలసింది
ఆ పరమశివునికి
పాలాభిషేకం
చేయవలసింది నీవే
అసలై సుత్రధారి...
ఆ పరమాత్మయే...
నీవు కేవలం...
ఒక పాత్రధారివే...
మార్కెట్ కెళ్ళి
సరుకులు తెచ్చేది
నాన్నే...కాదనలేం...
వంట చేసి వడ్డించేది
కమ్మని రుచులతో కడుపు
నింపేది అమ్మే...కాదనలేం...
కానీ కనిపించని సూత్రధారి...నాన్న
కనిపించే ఒక
పాత్రధారిణి.....అమ్మ

**పోలయ్య కవి కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్.**

## వాన వరద

చినుకే కదా
చినుకు లే కదా
పిల్లకాలువలేకదాజి
వాగులు వంకలై పొర్ల
మత్తడులు దూకి
మదపుటేనుగు లా
గుడిసెలను ధ్వంస చేసింది
పంట పొలాలను
చిందరవందరచేసింది...
మేకలు పశువులు
తిండి గింజలు
వరద పాలు
శరీరాలు రోగాల పాలు...
బంజార హిల్స్ లోని సౌధాలు
వర్షానందలో తడిసి మెరిసి పోతాయి
బంజారాల తండాల్లోని గుడిసెలు
వర్షపు దుఃఖం లో నేల వాలిపోతాయి...
ఒకరికి మోదం
ఒకరికి రోదనం
కర్మ సిద్ధాంతం
యుగాల తరబడి...
అణచబడ్డ మనిషి కి
చదువే ఆయుధం
తిరగబడే మనిషి కి
ముందు చూపే జ్ఞాన ఖడ్గం

**రేడియమ్**
**9291527757**

# కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80% రాయితీ

నేషనల్ స్కిల్ అకాడమీ, హైదరాబాద్, భారత ప్రభుత్వ ఆమోదిత కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80% రాయితీతో ఆన్‌లైన్ శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రోగ్రామ్ ఇంటర్/ 10౦2 ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది.

**వివిధ రకాల కోర్సులు**

కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చు. డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొమా ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ప్రోగ్రాం ఇన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ తో పాటు 100 కి పైగా లేటెస్ట్ సాఫ్ట్వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, మరియు బిజినెస్ అనలిటిక్స్, డెవలప్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, కంప్యూటర్ ఫోరెన్సిక్స్, ఏడబ్ల్యూఎస్ డెవలప్స్ ఇంజినీరింగ్, ఆర్ ప్రోగ్రామింగ్, డీప్ లెర్నింగ్, ఏడబ్ల్యూఎస్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బీ, గేమ్ డెవలపింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా ప్రోగ్రామింగ్, ఒరాకిల్, మినిటాబ్, లైనక్స్, , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎజైల్, మొంగోడీబీ, నెట్వర్క్ అండ్ సెక్యూరిటీ , సెలీనియం, స్కాలా, ఎస్‌పీఎస్ఎస్, ఎస్ఏఎస్ ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్, వెబ్ డిజైన్, సోషల్ మీడియా మార్కింగ్, డిజిటల్ మార్కెటింగ్ లాంటి 100 కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సులు ఉన్నాయి.

**శిక్షణ, సర్టిఫికేషన్**

ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి ఆరు నెలలు వరకు ఉంటుంది, వివిధ సాఫ్ట్వేర్ సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ ప్రోగ్రామ్ ప్రత్యేకత ఏంటంటే వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఓబీసీ మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు, మాజీ సైనికులు మరియు వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80% ఫీజు తగ్గింపునకు అర్హులు.

### అప్లికేషన్ సమాచారం

ఇంటర్/ 10+2 ,డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు **www.national-skillacademy.in** లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 9505800050, 9505800047 నంబర్లపై సంప్రదించండి.

**సాయి శ్రీమాన్ రెడ్డి, (ప్రోగ్రాం కోఆర్డినేటర్)**
**నేషనల్ స్కిల్ అకాడమీ, హైదరాబాద్**

# తిరుమల ఆన్‌లైన్ సమస్యలు పరిష్కరించాలి

*కలియుగ వైకుంఠంగా పిలువబడుతున్న తిరుమలలో కొలువై వున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని భక్తులు భావిస్తారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయాలు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేశాయి. కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరిస్తుందని భక్తులు గంపెడాసలుతో ఎదురు చూస్తున్నారు.*



పరకామణి పవిత్రత: పరకామణి అంటే స్వామి వారికి భక్తులు ఎంతో భక్తి పూర్వకంగా సమర్పించిన కానుకలను లెక్కించే స్థలం. స్వామి వారి హుండీలో కానుకలను లెక్కించి ఆ వివరాలను శ్రీనివాసునికి నివేదించడం అనాదిగా వస్తున్న ఆచారం. గతంలో పరకామణి స్వామివారి ఆలయం లోపలనే ఉండేది. గత ఫిబ్రవరి నుండి లెక్కింపుని ఆలయం వెలుపల పరకామణి భవనంలో లెక్కిస్తున్నారు. బయట లెక్కించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం (తి.తి.దే) చెప్తున్న ప్రధాన కారణం లోపల స్థలాభావం అని. ఇది సహేతుకమైనదే కావచ్చు. కానీ ఎన్నో యేండ్ల నుండి పరకామణి స్వామివారి సన్నిధిలోనే ఉండేది. దీనిపై పండితుల సలహా తీసుకొని మొదట ఉన్న ప్రదేశంలో ఉంచాలని చాలా మంది భక్తుల మనోగతం.

ఆన్లైన్ కష్టాలు: ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నెల మొత్తానికి సుమారు డెబ్బై రోజుల ముందు ఒకేరోజు ఒకేసారి ఆన్లైన్లో విడుదల చేస్తున్నారు. రోజుకు కనీసం ఇరవైవేలు చెప్పున తీసుకున్నా నెల రోజులకు ఆరు లక్షల టిక్కెట్లు ఒకేసారి విడుదల చేయడం వలన సర్వరుపై భారం పడి హైస్పీడ్ అంతర్జాలం గల వారికి మాత్రమే ఈ టిక్కెట్లు దొరుకుతున్నాయి. టికెట్స్ బుక్ చేసే సమయంలో యే సైటులో లేని విధంగా ఐదు నుండి ఆరు నిమిషాల కౌంట్ డౌన్ తరువాత తి.తి.దే సైట్ ప్రత్యక్షం అవుతుంది. తీరా టికెట్స్ పొందదానికి ప్రయత్నించేటప్పుడు అందుబాటులో ఉన్న టికెట్స్ ఆకుపచ్చ రంగులో కనిపిస్తున్నాయి. టికెట్స్ బుక్ చేద్దాం అంటే " మీరు బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్న స్లాట్స్ వేరేవారు ప్రయత్నిస్తున్నారు" అని సందేశం చూపెడుతుంది. మళ్లీ మొదటికే రావాలి. ఇవన్నీ దాటినా కూడా ఒక్కోసారి పేమెంట్ ఫెయిల్ అవుతుంది. చివరకు టికెట్స్ దొరకడం చాలా కష్టంగా మారింది. దీనికి కారణం నెల మొత్తానికి ఒకేసారి టికెట్స్ విడుదల చేయడం. గత ఐదు సంవత్సరాల ముందర పరిస్థితులు ఇలా ఉండేవి కాదు. టికెట్లను యేరోజుకారోజు యాభై రోజుల ముందు ప్రతీ రోజు విడుదల అయ్యేవి. అందరికీ దొరికేవి. ఒక రోజు దొరకకపోతే మరుసటి రోజు ప్రయత్నం చేసేవారు. ఆన్లైన్లో దొరకని వారు జిల్లా కేంద్రంలో తితిదే కౌంటర్లో పొందేవారు.

ఇక వసతి విషయానికి వస్తే చుక్కలు చూపిస్తున్నారు. తిరుమల మరియు తిరుపతి రెండు ప్రదేశాల వసతి కూడా నెల మొత్తానికి ఒకే రోజు ఒకేసారి ఏకకాలంలో విడుదల చేస్తున్నారు. ఇక్కడ కూడా పరిస్థితి సేమ్ టు సేమ్. కనీసం తిరుమలలో వసతికి ఒకరోజు, తిరుపతిలో వసతికి మరో రోజు విడుదల చేయాలనే కనీస అవగాహన తి.తి.దే లేదా? ముందస్తు వసతి కోసం అడ్వాన్స్ ను ముందుగానే వసూలు చేస్తున్నారు. వంద రూపాయల గది కోసం ఐదు వందల అడ్వాన్సుతో మొత్తం ఆరు వందల రూపాయలు ముందుగానే చెల్లించాలి. గతంలో గది తీసుకునే ముందు ఆఫ్ లైన్లో అడ్వాన్స్ చెల్లించేవాళ్ళం. గది ఖాళీ చేసిన తరువాత ఈ అడ్వాన్సు అక్కడే తిరిగి ఇచ్చేసేవారు. ఇప్పుడు అలా కాకుండా బ్యాంకు ఖాతాకు పంపిస్తున్నారు. ఎంత మంది పేదవారు ఆన్లైన్లో అకౌంట్ నంబర్ ఉపయోగించి వసతి బుక్ చేసుకోగలుగుతారో వారికే తెలియాలి.

**ఒక్క దర్శనానికే పరిమితం:** ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వచ్చే భక్తులు ఆ శ్రీనివాసుని దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుంటారు. గతంలో రెండు సార్లు దర్శన భాగ్యం చేసుకునే వీలుండేది. గత నాలుగు సంవత్సరాల నుండి ఒకసారి మాత్రమే దర్శనం ఇస్తున్నారు. గతంలోలా దీనిని పునరుద్ధరించాలి. నడకదారిలో వెళ్తున్న వారు చాలా అగచాట్లు పడుతున్నారు. ఎన్నడూ లేనివిధంగా పులిదాడి జరిగింది. అడపాదడపా క్రూర మృగాలు కనిపిస్తూనే ఉన్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించాలి. ఇక నడక దారిలో ఆహార పదార్థాలు ముద్రిత ధర కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారు. వీటిని నియంత్రించాలి.

**వసతి గదులలో శుభ్రత:** వసతి గదుల రేటులు పెంచారు. కానీ సౌకర్యాలు కల్పించడం లేదు. ముందరి భక్తులు వసతిగది ఖాళీ చేసిన తరువాత బ్లాంకెట్లు మార్చడం లేదు. బదులుగా వాడిన వాటినే పరుస్తున్నారు. గదులలో పరిశుభ్రత లేదు. అడిగితే ఎవరూ స్పందించడం లేదు. ఆన్లైన్ వసతి గదుల కేటాయింపునకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ కొరకు సి.ఆర్.ఒ ఆఫీసుకి వెళ్ళాలి. అక్కడ నుండి దూరంలో ఉన్న కాటేజీలకు చేరాలంటే కష్టంగా ఉంటుంది. అలా కాకుండా వివిధ ప్రాంతాలలో స్కానింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కొండమీద కార్లు, జీపులలో ప్రయాణానికి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాలి. పోనీ ఉచిత బస్సుల్లో పోదామంటే కిక్కిరిసి ఉంటున్నాయి. బస్సుల సంఖ్య పెంచాలి.

**తోపులాట:** వెండి వాకిలి నుండి స్వామి వారిని దర్శనం చేసే వరకూ తోపులాట జరుగుతుంది. కనీసం రెండు సెకనులు కూడా స్వామివారిని కళ్ళారా చూడనివ్వడం లేదు. ఈడ్చేస్తున్నారు. తోపులాట జరగకుండా స్వామి వారిని కనులారా దర్శించుకునే ఏర్పాటు కొత్త ప్రభుత్వం చేయాలి.

**ప్రసాదం - అన్నప్రసాదం నాణ్యత:** భక్తులు అమృత సమానంగా భావించే స్వామివారి లడ్డూ బరువుతో పాటు నాణ్యత కూడా తగ్గింది. అన్నప్రసాదంలో నాణ్యమైన భోజనం దొరకడం లేదు. ఈ విషయాలు ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడం అందరకూ తెలుసు.

**నీరు ధర కూడా ఎక్కువే:** ఇక కొండ మీద ప్లాస్టిక్ నిషేధం పేరిట ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ నిషేధించారు. ఇది మంచి నిర్ణయం. కానీ పేరు ఊరూ లేని 750 మిల్లీ లీటర్ల గాజు బాటిల్ ధర 70 రూపాయలు. దీనిని ఎంత మంది కొనుక్కోగలరు? తిరుమల హెూటల్లో రేట్లు చూస్తే ఒక దోస డెబ్బై రూపాయలు. టీ ఇరవై రూపాయలు. భోజనం మూడు వందల రూపాయలు. ఈ ధరలు తగ్గించే ఏర్పాటు చేయాలి.

**భక్తుల ఎదురు చూస్తున్నారు:** ఇంతకు ముందులా ప్రతీ జిల్లా కేంద్రాలలో తి.తి.దే కౌంటర్స్ ప్రారంభించాలి. అక్కడ ప్రతీ రోజూ దర్శనం, వసతి బుక్ చేసుకునే సౌకర్యం కల్పించాలి. దర్శనం, గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందులా రోజు వారీగా 60 రోజుల ముందుగా దర్శనం మరియు వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి.

దర్శనం టికెట్టుతో పాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలను లాక్ డౌన్ వలన యే ఒక్క భక్తుడు ఉపయోగించ లేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలా మంది కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యని ర్వహనాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు.



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

## భౌ.. భౌ.. భౌ..!!

ప్రతి కుక్కకి ఓ రోజు వస్తుందంటారు!
సంరక్షణాలయాలు లేకపోడంతో
రోజులేమో గానీ రోడ్లన్నీ కుక్కలవే...
ఎందెందు చూసినా సందుగొందుల్లో
యముని మహిషాల్లా గ్రామసింహాలే!
రాత్రయితే రోడ్లన్నీ నిర్జన అరణ్యాలే
కుక్కల సామ్రాజ్యానికి తెరిచిన గేట్లే
నానాటికీ పెరిగే వాటి సంఖ్యాబలం
విశ్వాసాన్నెపుడో వెనక్కి నెట్టేసింది
ఇప్పుడు కుక్క విశ్వాసం గల జంతువు
అనేది పక్కనబెడితే ఆదమరిస్తే మాత్రం
శ్వాస తీసేసే క్రూర జంతువు అన్నది నిజం!
కారులోంచి కాలు కింద పెట్టని
కడుపు నిండిన జాలి కార్చిచ్చయి
కటిక పేదరికాల్లో కడుపు చిచ్చయి
కాల్చేయడం రోజూ చూస్తూనే వున్నాం!
కుక్కల క్రూరత్వాన్ని మించిన
పాలకుల నిర్లక్ష్యం...
కుక్కల మనసెరిగి నడ్చుకోవాలనే
కుక్కతోక వంకర చట్టాలు...
కుక్క మనల్ని కరిచినా
కుక్క పంటికి నొప్పి పుట్టించామని
వాదించే నెగ్గే
జంతు ప్రేమికుల కుక్కబుద్ధీ...
వెరసి నేడు అప్రతిహతంగా
కుక్కల రాజ్యం వర్ధిల్లుతోంది...!
మనం సామాన్యులం
కనీసం ఈ దేశంలో కుక్కను కూడా
అదిలించలేని గెలవలేని దౌర్భాగ్యులం
రోడ్డెక్కితే ఏ కుక్కెప్పుడెలా
మీదబడి కరుస్తుందో తెలీని కుక్క
బతుకులై పోయాయి మనవి...!!

**భీమవరపు పురుషోత్తమ్**
**ఎస్బీఐ ఇన్నిస్‌పేట బ్రాంచ్, రాజమండ్రి**
**9949800253**

# నేరరహిత సమాజమే లక్ష్యం

- సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
- సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలి
- కమిషనర్ సుధీర్ బాబు



**మల్కాజిగిరి,జూలై 22 (జనంసాక్షి)**

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్‌లోని కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేయాలని, సైకిల్ ద్వారా కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా చెక్ చేయాలని, సమర్థవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్యం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ఆయా విభాగాల్లో పని చేసేందుకు అవకాశం ఇస్తామని తెలిపారు.సివిల్ వివాదాలలో పోలీసులు పాల్గొనకూడదన్నారు. తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని, చట్టపరిధిలోనే పనిచేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షారేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ఠశిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రమాద విశ్లేషణ మరియు నివారణ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, కేవలం ఎస్ఓటీ బృందాలు మాత్రమే కాకుండా గతంలో ఎస్ఓటీలో పనిచేసిన అనుభవం ఉన్న అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అరికట్టడం తమ బాధ్యతగా భావించాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా కల్తీ విత్తనాలను అరికట్టాలని, అటువంటి దుకాణాల మీద దాడులు చేయాలని సూచించారు.డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల ద్వారా బాధితులు కోల్పోయిన డబ్బు మొత్తం రికవరీ అయ్యేలా పని చేయాలని సూచించారు. ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర, డీసీపీ ఎల్‌బి నగర్ ప్రవీణ్ కుమార్,డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజావాణి



- ప్రజావాణిలో 178 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**.వికారాబాద్ జిల్లా బ్యూరో జూలై 22 (జనం సాక్షి):**

జిల్లాలో పనిచేసే ప్రతి జిల్లా అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మీ పరిది లో ఉండే మండలాల్లో పర్యటించి ఎఏ పనులు జరుగుతున్నాయి, ఇంకా జరగాలసిన పనులు ఏవి పెండింగ్ ఉన్నవో తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 178 అర్జీలు రాగా భూ సర్వే,పెన్షన్, ఇతర భూ సమస్యలకు సంబంధించినవి, ఇతర శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇంచార్జి లోకల్ బాడీస్ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి,ఆర్డీవో వాసు చంద్ర,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

**మల్కాజిగిరి,జూలై 22 (జనంసాక్షి)**



అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయంలో ఆరు డివిజన్ లకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, ప్రేమ్ కుమార్, మీనా ఉపేందర్ రెడ్డి, సునీత శేఖర్ యాదవ్,శాంతి శ్రీనివాసరెడ్డి, నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జికె హనుమంతరావు, రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్,గుత్తి చందు,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించండి



## జెడ్సికి జగదీశ్వర్ గౌడ్ వినతి

**శేరిలింగంపల్లి, జూలై 22 (జనం సాక్షి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించి వీలైనంత త్వరగా వాటిని పూర్తిచేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం జెడ్ సి ని కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నియోజకవర్గానికి ప్రత్యేక నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి సహకరించడం జరుగుతుందన్నారు. కూకట్పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు బస్తీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గూర్చి జోనల్ కమిషనర్‌తో జగదీశ్వర్ గౌడ్ చర్చించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి హైదరనగర్, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ మరియు కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలు, బస్తిలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికాలు సిద్ధం చేయాలని జోనల్ కమీషనర్ ను కోరడమైనది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టండి

## శేరిలింగంపల్లి జెడ్ సి ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జూలై 22 (జనంసాక్షి) :**



శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ నిర్మాణాలనుపేక్షించేది లేదని, వాటిపై ఉక్కుపాదం మోపి ప్రజలకు సమగ్రమైన పరిపాలనను అందించడమే తమ ముందున్న ప్రథమకర్తవ్యమని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నగరంలోని ప్రధాన ప్రాంతాలలో, విలువైన భూములను ఇష్టానుసారంగా కబ్జా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు అధికారులకు అనవసరమైన తలనొప్పులను సృష్టిస్తున్న అక్రమార్కులపై తగిన చర్యలు చేపడతామని, అక్రమ నిర్మాణాలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించవద్దని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేంద్రరెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగానే అక్రమ నిర్మాణాలు, రోడ్ల దురాక్రమణ వంటి అక్రమాలపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలకుగాను సర్కిల్ కు ఒకటి చొప్పున బృందాన్ని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం పారిశుధ్యంసహా వర్షాకాలం నేపథ్యంలో శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఐయాం విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు ఈ సందర్భంగా జెడ్సి వివరించారు. జోనల్ పరిధిలో ముందుగా అనుమతులను ఒక విధంగా తీసుకొని తదనంతరం భిన్నంగా నిర్మించే అక్రమ నిర్మాణాలను నిర్మొహమాటంగా నేలకూల్చాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు సూచించారు. సర్కిల్ స్థాయిలో నియమించే బృందాలు ఎప్పటికప్పుడు వీటిపై తగు పర్యవేక్షణ చేపట్టాలని, నిబంధనలను ఉల్లంఘించే వారు ఎంతటి స్థాయి వారైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. కోర్టు కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు పత్రాలను సమర్పించాలని, ఉన్నతాధికారుల నుండి లభించే ఆదేశాలను వేగవంతంగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణ పనులను మరింత పటిష్టంగా చేపట్టాలని ఎప్పటికప్పుడు చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. షాపింగ్ మాల్స్ సినిమా హాల్స్ లో పార్కింగ్ ఫీజులను వసూలు చేసే విషయంపై అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని, వాటిల్లో విక్రయించే తిను బండారాల నాణ్యతను పరిశీలించాలని జడ్సి ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయాన్ని గ్రేటర్ పరిధిలోనే అత్యుత్తమ స్థానంలో నిలబెట్టాలని సూచించారు.




# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 22 (జనంసాక్షి)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన, ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో (75) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గుండె పోటుతో ఎస్‌టిఓ మృతి

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన కలెక్టర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసులో సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. మోహన్ రాజు (54) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఉదయాన్నే విదులకు హాజరయిన మోహన్ రాజు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుండె పోటు తో ఇబ్బంది పడుతు ఒక్కసారిగా కింద పడి పోయారు. కాసేపటికి ఇది గమనించిన కార్యాలయ సిబ్బంది మోహన్ రాజు ను మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించే లోపే మృతిచేందారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మోహన్ రాజు మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. మోహన్ రాజు ఆకస్మిక మృతి విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జిల్లా జనరల్ ఆసుపత్రి కి వేళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు.

# ఎమ్మెల్యే అడుగుజాడల్లోనే మేమంతా

## మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేతలు

**శేరిలింగంపల్లి, జూలై 22 (జనంసాక్షి) :**



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు విశ్రమిస్తున్న ఓ శ్రమజీవి అని, నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు ఏకంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రజా నాయకుడని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినసందర్భంగా ఆయనకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ క్రమంలో డివిజన్ ఆర్యవైశ్య సంఘాల సభ్యులు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఓ సామాన్య కార్యకర్తలా నిరంతరం శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమంకోసం ఎల్లపుడు కృషి చేస్తున్నారని, తామంతా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే గాంధీ అడుగుజాడల్లోనే నడుస్తామని, ఎమ్మెల్యే వెంటే కలిసి ముందుకు సాగుతామని భరోసాను వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని ఒక ఉన్నతమైన స్థానంలో నిలబెట్టిన ఘనత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకే దక్కుతుందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తారనే ఆశాభావం వారు వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేతో కలిసి నడవడమే గాకుండా అరె కొనసాగించే పలు అభివృద్ధి కార్యక్రమాలలోసైతం తప్పకుండా తాము బాగస్వామ్యులం అవుతామని పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలో చేపట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తామని, ఎమ్మెల్యే గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా అది తమకు శిరోధార్యమని తెలియచేసారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవాలన్నదే తన లక్ష్యం అని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషుల అభీష్టంమేరకు ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడిన నిజాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీలో చేరితే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ, రంగస్వామి, నర్సింగ్, బిక్షునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- వనమాల లాంటి దాతలు ముందుకు రావాలి
- నేటి సమాజానికి వనమాల లాంటి వారు ఎంతో అవసరం
- పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బోయపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుచ్చన్న గౌడ్ స్మారకార్థం వారి సతీమణి వనమాల నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ అదనపు గదిని ఆయన ప్రారంభించారు . భవన నిర్మాణ దాత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమాల లాంటి దాతలు ముందుకు రావాలని, ఈ సమాజానికి ఇలాంటివారు ఎంతో అవసరమని అన్నారు. ఉపాధ్యాయులకు కావాల్సిన న్యాయమైన కోరికలు, సమస్యలన్ని పరిష్కారించామని అందులో ప్రధానంగా పదోన్నతులు, బదిలీలను ఈ ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం కూడా పాఠశాల ప్రారంభం రోజునే అందించడం జరిగిందని, పాఠశాలలో ఉన్న అత్యవసరమైన మౌళిక వసతులను కూడా కల్పించామన్నారు . ఇక విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేఅని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఉపాధ్యాయులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. మహిళా సంఘాలకు విద్యా కమిటీ ల నిర్వహణ బాధ్యత అప్పగించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్, ఎంఇఓ జయశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.కవిత, కౌన్సిలర్ మోతిలాల్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వనమాల బుచ్చన్న గౌడ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు, హెచ్ ఎం. నర్సింహులు, దేవేందర్ నాయక్, గోపి నాయక్, అబ్దుల్ హక్, తులసి రామ్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

- మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- రైతుల కోసం నిరంతరం కృషి
- కోదండ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూలై 22 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం, ప్రతి ఒక్క రైతుకు లక్ష రుణమాఫీ చేయడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కోదండ రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో డిఎస్ఆర్ గార్డెన్‌లో రుణమాఫీ అభినందన సభను కోదండ రెడ్డి అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతులతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ బాబ్ జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు రైతులకు రుణమాఫీ చేయకపోవడం , రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులకు రుణమాఫీ మూడు విడతలుగా ఇచ్చిన మాట ప్రకారం చేస్తుందన్నారు. ప్రత్యక్ష పార్టీలు రైతులకు మేలు చేస్తే ఓర్వలేని పరిస్థితిలో ఉన్నాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ధరణి కమిటీ సభ్యులు సునీల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గుప్తా, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ముదిరాజుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**కుత్బుల్లాపూర్ జూలై 22(జనం సాక్షి)**

ముదిరాజు కులస్తుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింప చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం ముదిరాజుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు చినంగి వెంకటేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానందను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజు కులస్తులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చాలని ప్రధాన డిమాండ్ ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మత్స్య సంపదపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ముదిరాజుల వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరింప చేయడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, బాచుపల్లి మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉప్పరి కృష్ణ ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, హరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 22 (జనంసాక్షి):**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని తెలిపారు. సోమవారం 74 ఫిర్యాదులు కాగా అందులో వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు హాస్టల్ సీట్ల వంటివి ఉన్నాయి. అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌లు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఆగష్టు 15లోగా 2 లక్షల రుణమాఫి చేసి తీరుతాం
- తెలంగాణ ఎక్సైజ్ టూరిజం శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి, జూలై 22 (జనంసాక్షి):**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలంగాణ ఎక్సైజ్ టూరిజం శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్ఘాటించారు. సోమవారం వనపర్తి జిల్లాలోని పాన్ గల్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ. 85.50 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదులు, ప్రయోగ శాల నిర్మాణాలకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్లదామోదర్ రెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. రైతు వేదికలో జరిగిన సభలో మాట్లాడుతూ విద్యా పరంగా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళా తీయించిందని, వాళ్ళు చేసిన అప్పులను తీర్చుకుంటూనే, సంక్షేమం అభివృద్ధి రంగాలను పటిష్టం



చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. ఇప్పటికే ఫ్రీబస్సు, రూ. 500 లకే సిలిండర్ పంపిణీ ,200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు సరఫరాతో పాటు రూ. 2 లక్షల రుణమాఫీ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టామని అన్నారు. పంట పెట్టుబడుల కోసం రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని తొందరలోనే అందిస్తామని, అన్న దాతలు ఆందోళన పడవద్దని కోరారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరీ చేస్తామని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున కాలువలకు నీళ్ళు వదులుతారని వెల్లడించారు. పాన్ గల్



మండలంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హేమలత, స్థానిక ఎంపీటీసీ హైమావతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బూజల బాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు వెంకటేశ్ నాయుడు, రవి, కాంగ్రెస్ నాయకులు తమ్మల్ల బ్రహ్మయ్య, రాము యాదవ్, గోవర్ధన్ సాగర్, పుల్లారావుతో పాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం

**ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కోర్టులో న్యాయవాదులకు ఆరోగ్య కార్డులను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలు ఏవి ఉన్న ఒక రిప్రజెంటేషన్ ఇస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలపైన మాట్లాడి,



ముఖ్యమంత్రితో సమయం తీసుకుని న్యాయవాదులకు అపాయింట్మెంట్ కూడా ఇప్పించే ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల విషయం లో నిజమైన పేద న్యాయవాదులకు ఇచ్చే విధంగా మీరు లిస్ట్ ఇవ్వాలని బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఆరోగ్య భీమా అన్నది ప్రతి ఒక్కరికి అవసరమని, ఏ సమయం లో ఏ ఆపద వచ్చినా ఈ కార్డు మీకు సహాయం చేస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమం అని అందుకే అందరూ బాగుండాలి అందులో మేముండాలి అనే సిద్ధాంతం ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, ఇది ప్రజల ప్రభుత్వమన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి రాంనాథ్, జిపి శ్రీనివాస్ గౌడ్, ఎజిపి కుర్మయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి బ్యూరో జులై 22 (జనంసాక్షి)

వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చేందుకు ధరణిలో అర్‌ఓఅర్ చట్టంను తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అందుకు స్పందిస్తూ ఆయన ఆయా డిపార్టెంట్ అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకోవాలి

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సివిల్ కేసులను కోర్టు ద్వారానే పరిష్కరించు కావాలని జిల్లా ఎస్పీ.యోగేష్ గౌతం సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం12 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి



గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికా రులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒక వేల సైబర్ నేరాలకు గురైతే డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.



# ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ సీక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట, వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మధుమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**వనపర్తి బ్యూరో జూలై 22 (జనంసాక్షి)**

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి డిఈ కార్యాలయంలో ఆయన అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ పరమైన సమస్యల పరిష్కారానికి కొత్తగా ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, నియంత్రికలు, విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరాను అందించాలని, నియంత్రికల వద్ద వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సత్య శీలా రెడ్డి వనపర్తి అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కొత్తకోట శివశంకర్ రెడ్డి, వనపర్తి ఏడి వేణు, వనపర్తి ఏ ఈ రాజయ్య గౌడ్, ఖిల్లా ఘనపురం ఏఈ కొండయ్య, వనపర్తి మండల ఏఈ శ్రీనివాసులు, పెద్దమందడి మండల ఏఈ శ్రీకాంత్, గోపాల్పేట ఏఈ హర్షవర్ధన్ రెడ్డి, పెబ్బేరు ఏఈ అభిలాష్, శ్రీరంగపురం ఏఈ సుఖేష్, పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు సర్వాయి పాపన్న గౌడ్

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**బిజినపల్లి జూలై 22 (జనం సాక్షి)**

అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డితో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బహుజనుల ఆరాధ్య దైవం సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని ఆయనను ఆదర్శంగా తీసుకొని తెగింపుతో లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ను బహుజనులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నవాబుల ఆగడాలను తట్టుకోలేక ప్రజలను మమేకం చేసి విరోచిత పోరాటంతో మొఘల్ చక్రవర్తులను గద్దె దింపాడని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు ప్రణాళికతో



ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, అమృత్ రెడ్డి. మాజీ ఎంపిటీసీ రామన్ గౌడు అనిల్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, దామోదర్ గౌడ్, నజీర్, పండ్ల పాషా, గంగానముని తిరుపతయ్య, మస్కూరి బంగారయ్య, వెంకటేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు కల్లుగీత కార్మికులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి



**కలెక్టర్‌కు వినతి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో హెల్త్ కమిషన్ ఆదేశాలు పాటించి స్టాఫ్ నర్సలకు మళ్లీ విధుల్లో తీసుకోవాలని జిల్లా ఐఎఫ్‌యు నాయకులు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..వైద్య ఆరోగ్య శాఖలోని ప్రభుత్వ ఆసుపత్రులలో గత కరోనా సమయంలో వాళ్ళ ప్రాణాలు పణంగా, పెట్టి రోగులకు సేవలు అందించిన నర్సులను ఇప్పుడు ఇచ్చిన మన నారాయణపేట జిల్లాలో ఎన్‌హెచ్‌ఎం నోటిఫికేషన్లలో వీరికి తగిన ప్రాధాన్యత ఇస్తూ మళ్లీ వీరినే స్టాఫ్ నర్సులుగా నియామకం చేసి మళ్లీ వారికి ఉపాధి కల్పించి వారికే అవకాశం ఇచ్చి విధుల్లోకి తీసుకోవాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ అంశాన్ని మీ జిల్లా డిఎంఅండ్ హెచ్ ఓ దృష్టికి తీసుకుపోయి మీకు తప్పకుండా న్యాయం చేస్తానని మాటిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఇచ్చిన ఎన్ హెచ్ ఎం నోటిఫికేషన్లలో కూడా గతంలో కరోనా సమయంలోప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసిన నర్సులని వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, మన హెల్త్ కమిషనర్ ఆదేశాలు మరియుజీవో జారీ చేయడం జరిగిందన్నారు. మన జిల్లా డిఎం అండ్ హెచ్ఓ కూడా, హెల్త్ కమిషనర్ ఆదేశాలు పాటించి, కరోనా సమయంలో సేవ చేసిన నర్సులకు న్యాయం చేయాలని జిల్లా ఐఎఫ్‌యు నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలి

**స్థానిక సంస్థల్లో కాషాయం జెండా ఎగరాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**

**సంగారెడ్డిప్రతినిధి, జులై 22(జనంసాక్షి)**



స్థానిక సంస్థల్లో కాషాయం జెండా ఎగేరేలా ప్రతి కార్యకర్త, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో గోదావరి అంజిరెడ్డి జిల్లా కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ముందుగా రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది తదుపరి వ్యవసాయ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రతి ఇంటికి బీజేపీ చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలతో మమేకమవ్వాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎలక్షన్లో గ్రామపంచాయతీలో సర్పంచ్ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు అధిక సంఖ్యలో, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు అధిక సంఖ్యలో గెలుపు దిశగా మనందరం కృషి చేయాలని కోరారు.

# వికలాంగుని వద్దకొచ్చి అర్జిని స్వీకరించిన జిల్లా ఎస్పీ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 15 అర్జీలను స్వీకరించారు. వాటి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ మరియు సిఐలతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఓ వికలాంగుడు అర్జీ ఇచ్చేందుకు ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నాడు. కానీ ఆయన కార్యాలయం మెట్లు ఎక్కలేని స్థితిలో ఉన్నందున ఎస్పీ డి. జానకి మానవతా దృక్పథంతో ఆలోచించి స్వయంగా కార్యాలయం బయటికి వచ్చి ఆయన దగ్గర నుండి అర్జిని స్వీకరించి, సమస్యను అడిగి తెలుసుకుని తక్షణమే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకావాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆమె తెలిపారు. అంగవైకల్యం వున్న దరఖాస్తు దారులు ఎవరైనా పోలీస్ స్టేషన్‌కి వస్తే తక్షణమే న్యాయం చేయాలని జిల్లాలోని పోలీస్ అధికారులను ఆమె ఆదేశించారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి



వచ్చిన, గంజాయి తదితర మత్తు పదార్థాలు క్రయవిక్రయాలు జరుగుతున్నా, ఎవరైనా రవాన చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు కానీ, 100కు కానీ డయల్ చేయాలని, లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ (8712659360)కి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# నిపుణుల సలహాతో నిర్మాణం..!

## మంత్రి ఇలాకాలో పొంచున్న ప్రమాదం 'కథనానికి స్పందన'..!



**ఆర్అండ్‌బీ ఈఈ, అధికారుల బృందం పరిశీలన..!**




**న్యాల్ కల్, జులై 22, (జనం సాక్షి) :**

"జనం సాక్షి"లో సోమవారం (22.07.24) ప్రకటించిన.."మంత్రి ఇలాకాలో పొంచున్న ప్రమాదం" కథనానికి సంగారెడ్డి జిల్లా ఆర్అండ్ బీ ఈఈ రామ్ బాబు స్పందించారు. సోమవారం జహీరాబాద్ ఆర్అండ్బీ డీఈ నర్సింలు, అధికారుల బృందం, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ల బృందంతో కలిసి జిల్లాలోని మెటల్ కుంట – అల్లాదుర్గ్ రోడ్డు, రాయిపల్లి మంజీరా నది వంతెన సమీపానగల ప్రమాదకర ప్రదేశాన్ని పరిశీలించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ) ప్రొఫెసర్ల నిపుణుల బృందంతో అతి త్వరలోనే ప్రమాదకర ప్రదేశాన్ని మరో మారు పరిశీలించి పటిష్టమైన నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని ఈఈ స్పష్టం చేశారు. త్వరలోనే మంజీరా నది వంతెన సమీపాన మరో మారు మట్టి నమూనా సేకరణ చేపట్టి నాణ్యత ప్రమానులతో కూడిన పటిష్టమైన నిర్మాణాలు చేపడతామన్నారు. మెటల్ కుంట రైల్వే స్టేషన్ నుండి మొదలు కొని అల్లాదుర్గం విశ్రాంతి భవనం వరకు పలుచోట్ల మరమ్మత్తులు చేపట్టేందుకు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహా చొరవతో రూ:57 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. వంతెన సమీపాన ప్రమాదకరంగా మారిన పలు గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. వర్షం తగ్గగానే అతి త్వరలోనే మైపత్పూర్ గ్రామ శివారు నుండి మంజీరా నది వంతెన వరకు బీటీ రోడ్డు పనులు చేపడుతామని స్పష్టం చేశారు. ప్రయాణికులు, వాహన చోదకులు ప్రమాదాల బారిన పడకుండా ప్రమాదకర గుంతలను పూడ్చి, సమీపంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

7
మహిళా స్వరాజ్యం
మంగళవారం
23 జూలై 2024
తెలంగాణ
జనంసాక్షి
www.janamsakshi.org





# ప్రసార మాధ్యమాలు ప్రచార దీపికలు



## అభ్యుదయ ఆవిర్భావంలో ప్రసార మాధ్యమాల పవర్ ప్లే

దేశ రాజకీయ మతపర సిద్ధాంతాలను ,అన్యాయాక్రమాలను, కథలను కథనాలను, ప్రజాస్వామ్య విలువలను ,మందలో ఒకడిలా ఉండక వందలో ఒకడిలా ఉంటూ ప్రపంచ నడవడికలను, ఉన్నతిని మన ముందు ఉంచుతూ మనని తనదైన ఆలోచనలతో రచన వ్యాసంగాలతో వెనుక నుంచి మనని ముందుకు నడిపించే ఆయుధమే ప్రసార మాధ్యమం.

సమాచారాన్ని ఏక మొత్తంగా ఒకేసారి సమూహాలలోకి పంపించాలంటే ఒకే ఒక అద్భుతం అవకాశం ప్రసారమాధ్యమం. వార్తా పత్రికలు,రేడియో, టెలివిజన్, మ్యాగజైన్స్, ఇంటర్నెట్ మొదలైనవి ప్రసారమాధ్యమాలు. ప్రస్తుత తరానికి ప్రసారమాధ్యమం అంటే పాత చింతకాయ పచ్చడిలా అనిపించ వచ్చు కానీ సమాచారాన్ని వార్తలను, సేవలను ప్రేక్షకులకు సరైన రీతిలో చేరవేయటంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. వీటి పాత్ర ప్రజలపై తక్షణం ప్రభావాన్ని చూపుతుంది. ప్రసారమాధ్యమాల ద్వారా ప్రింట్ ప్రకటనలను సమయోచితంగా ఎప్పటికప్పుడు విశ్రాంతి సమయాల్లో సైతం చదువుకొన వచ్చును రేడియోల ద్వారా వినవచ్చును టెలివిజన్ ద్వారా విన్న విషయాలను దృశ్యరూపకంగా మనోరంజకంగా ఎన్నో రోజులు గుర్తుంచుకునేలా మన మనసులో చెరగని ముద్ర వేసేలా చేస్తున్నాయి.


ప్రస్తుత తరంలో ఇంటర్నెట్ ప్రపంచ మూల మూల విస్తరించినప్పటికీని టీవీ ఒక పవర్ ప్లేయర్‌గా తన ఆటను రంజుగా కొనసాగిస్తుంది అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. టీవీ కార్యక్రమాలు చిరస్మరణీయమైనవి ప్రజలను ఉత్తేజితం చేయటంలో శక్తివంతంగా పనిచేస్తున్నాయి అంతేకాదు ఎంతోమంది ప్రముఖులు వారి నిర్వహించే కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయటంలో ఈ మాధ్యమాలను ఉపయోగించుకుంటున్నారు. కొన్ని ప్రొడక్ట్స్, స్కూల్స్, అనాధ శరణాలయాలు వృద్ధాశ్రమాలు కాలేజీలు ప్రభుత్వ పథకాలు ప్లాట్స్ వంటి కంపెనీలు వారి వారి పనులను ఎంతో సృజనాత్మకంగా డైనమిక్‌గా ప్రజలందరికీ చేరవేస్తున్నారు. టీవీలు భావోద్వేగాలను హాస్యాన్ని కనులకట్టినట్టుగా కథనాలను చెప్పగలవు.

రేడియో మైనర్ ప్లేయర్ అయినా స్థానికంగా ఒక వెలుగు వెలుగుతూనే ఉంది . ఎన్నో తనను తలదన్ని ముందుకు వస్తున్న నూతన ఒరవడితో తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి సరికొత్తగా ఎఫ్.ఎమ్, పాడ్ కాస్ట్,వంటి నూతన పోకడలతో ,ఉత్సాహంతో ప్రజల ముందుకు వినూత్నంగా ముందుకు వచ్చింది. అతి చౌక ధరల్లో రేడియో దొరకటం వల్ల చిన్న చిన్న వ్యాపారవేత్తలు తమ ప్రకటనలకు రిమోట్ ప్రచారాలను స్థానిక వ్యాపారంలో వాడుకోవటం వలన దాని వినియోగం ఏనాటికి ఎన్ని అధునాతన మాధ్యమాలు వచ్చిన తనదైన శైలిని మెరుగుపరుచుకుంటూ ముందడుగులు వేస్తుంది. 21వ శతాబ్దంలో 91% మంది రేడియోలను వింటున్నారని ఫ్యూ రీసర్చ్ నివేదించింది.

వినియోగదారులు ఎప్పటికప్పుడు గతంలో ఉన్న దానికంటే మెరుగైనది వేగవంతమైనది కొత్తది కావాలని కోరుతూ ఉంటారు ప్రకటనలో బ్రాండ్ గుర్తుంచుకునే విధంగా నూతన శైలిలో అయోమయాన్ని అధిగమించేందుకు వీలుగా ఈ ప్రసారమాధ్యమాలు ఉండాలని కోరుకుంటారు.

ఇక ఈరోజు అనగా జూలై 23 ఒక ప్రత్యేకతను గమనించినట్లయితే జాతీయ ప్రచారం మాధ్యమాల దినోత్సవం గా మన భారతదేశం ప్రకటించింది ఎందుకనగా ప్రసారమాధ్యమాలు ప్రజలకు ఎన్నో విషయాలను తెలియజేయడానికి అవగాహన కల్పించడానికి వినోదాన్ని అందించడానికి సేవలు అందించడానికి ఇది ఒక మంచి మార్గంగా పేర్కొనబడింది.

ప్రస్తుత డిజిటల్ యుగంలో నెట్ ఇంట్లో అన్ని నెట్ ఇంట్లోకి వచ్చినాయి కానీ పూర్వకాలంలో అంటే 100 వ సంవత్సరంలో క్రితం కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అటువంటి సేవలను యాక్సెస్ చేయటం చాలా కష్టమైనటువంటి పని అటువంటి తరుణంలో భారతీయ మాస్ మీడియా నిష్కలంకంగా మెరుస్తూ ఉండేందుకు 1923లో రేడియో క్లబ్ ఆఫ్ బాంబే మొట్టమొదటి ప్రసారాన్ని ప్రారంభించేందుకు ముందడుగు వేసింది ఇదే ఈనాటి మన ప్రసారమాధ్యమాల దినోత్సవం జరుపుకోవడానికి నాంది పలికింది. దీని యొక్క లక్ష్యం ప్రజల జీవితాలపై రేడియో ప్రభావం గురించి గుర్తుచేయడం టీవీ ప్రచారంలోకి రాకముందు రేడియో ఏకైక ప్రసారమాధ్యమంగా ఉండేది. జూలై 23 1927న ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ ఉనికిలోకి వచ్చింది 1930 ఏప్రిల్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ గా ఆలిండియా రేడియో ఉనికిలోకి వచ్చింది .




సెంట్రల్ న్యూస్ ఆర్గనైజేషన్ ఆగస్టు 1937లో మారింది అదే సంవత్సరంలో ఏఐఆర్ కమ్యూనికేషన్ విభాగం కిందికి వచ్చింది మరియు నాలుగు సంవత్సరాల తర్వాత సమాచారం మరియు ప్రసార శాఖ కిందకి వచ్చింది 1956 లో నేషనల్ బ్రాడ్ కాస్ట్ ఆకాశవాణి పేరును స్వీకరించారు .1957 లో వివిధ భారతి సేవ ప్రముఖ చలనచిత్ర సంగీతాన్ని ప్రధాన అంశంగా ప్రారంభించింది. జూన్ 8న ఆల్ ఇండియా రేడియో గా పేరు మార్చబడింది . స్వాతంత్రం నాటికి %ూ×=% ఢిల్లీ, ముంబై ,కలకత్తా, చెన్నై ,లక్నో, తిరుచునాపల్లి ఆరు రేడియో స్టేషన్లు కలిగి ఉంది అయితే ప్రసారం 30 సంవత్సరాల తర్వాత జూలై 23 1977న చెన్నైలో ప్రారంభించడం జరిగింది. మొట్టమొదటి రేడియో ప్రసారం ప్రముఖ శాస్త్రవేత్త మరియు స్వాతంత్ర సమరయోధులైన డాక్టర్ కె .ఎస్. కృష్ణన్ స్వరం వినిపించారు తన ప్రసంగాలను వైర్లెస్ టెక్నాలజీ సామర్థ్యాలపై తన బాణి నీ వినిపించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ యొక్క 1938 కవిత ఆకాశవాడి నుండి ప్రేరణ పొందింది. ఇది ఆకాశము నుండి స్వయం ప్రకటన అని అనువదిస్తుంది. వాల్టర్ కేఫ్ మెన్ AIR యొక్క సిగ్నేచర్ ట్యూన్ నీ కంపోజ్ చేశారు. ప్రసారమాధ్యమాల అభివృద్ధి 1936 జనవరి 19న ఢిల్లీలో జరిగిన వార్తా ప్రసారంతో సాధ్యమైంది వార్తలే కాదు కరెంట్ అఫైర్స్ పై చర్చలు, న్యూస్ బులెటిన్, ఇంగ్లీష్ హిందుస్థాన్ భాషల్లో ప్రసారమయ్యాయి. CNO ఆగస్టు 1, 1937న ప్రారంభించబడి ఎన్ వి చార్లెస్ బర్న్ సెప్టెంబర్ లో మొదట న్యూస్ ఎడిటర్ గా బాధ్యతను స్వీకరించారు స్వాతంత్రం తరువాత AIR యొక్క వార్త ప్రచారాలు పరిమాణం మరియు నాణ్యతను పెంచాయి.

స్వతంత్ర భారతదేశ పోరాటంలో భారతీయ రేడియో గణనీయమైన పాత్రను పోషించింది ప్రముఖ స్వాతంత్ర సమరయోధులైన నేతాజీ గారి ఆధ్వర్యంలో అజాది హింద్ రేడియో మరియు కాంగ్రెస్ రేడియో ద్వారా ప్రసారమైన ప్రసారాలు భారతీయులను ప్రేరేపించిన దమ్లో మరియు సమీకరించడంలో కీలకపాత్రను వహించాయి అంతేగాక పాకిస్తానీ శక్తులకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ విముక్త పోరాటానికి మద్దతు ఇవ్వడమే కూడా రేడియో తనదైన ముద్రను వేసింది. స్వాతంత్రం వచ్చిన తర్వాత జవహర్ లాల్ నెహ్రూ గారు ఐకాన్ ప్రసంగం ట్రస్ట్ విత్ డెస్టిని ప్రసంగం దేశవ్యాప్తంగా మిలియన్ల మంది భారతీయుల్లో ఉద్వేగ పూర్వకమైన ఉత్తేజ కరమైన క్షణంగా మారాయి . ఈ చారిత్రక రచనలు దేశం అభివృద్ధి పథంలో ముందడుగు వేయడానికి భారత దేశ చరిత్రను రూపొందించడానికి దాని పాత్రలతో, జాతీయ ప్రచార దినోత్సవం మన దేశానికి ఒక ముఖ్యమైన సందర్భంగా అతి ప్రాముఖ్యతను కలిగి ఉంది.

రేడియో తన వినూత్న కార్యక్రమాలతో ప్రజల మదిని దోచుకుంటుండగా టెలివిజన్ రేడియో అడుగుజాడల్లో చేరి ప్రజలను ఓ అద్భుత ప్రపంచంలో విహరింపజేసింది అనతి కాలంలోనే టెలివిజన్ తన పరిధిని దాటి రెక్కలు విస్తరించుకొని గ్రామాలు పట్టణాలు నగరాలు అన్నట్లుగా విస్తరించి జాతీయ సమైక్యతను మెరుగుపరచడానికి ముందడుగు వేసింది.

ఇక జనరేషన్ మారుతున్న కొద్దీ శాస్త్ర విజ్ఞాన పురోగతి పెరిగిన కొలది కాలానికి అనుగుణంగా ఆన్లైన్ ప్లాట్ఫార్మ్ లు స్ట్రీమింగ్ సేవలు మొదలయ్యాయి ఈ పరిణామం గరుత్మంతుడు తన రెక్కలతో విస్తరించినట్లుగా కేవలం భారతదేశానికే కాక ప్రపంచ సంస్కృతి మరియు విభిన్న కంటెంట్లతో కనెక్ట్ అయ్యేలా చేసింది.

ప్రసారం అనేది ఒక డైనమిక్ మరియు అనివార్యం. ప్రసార మాధ్యమం రోజురోజుకి పెరుగుతున్న ప్రజల అవసరాలను తీర్చడం, ప్రజల్లో సామూహిక చైతన్యాన్ని రూపొందించడం, సాంస్కృతిక వైవిధ్యాలను ప్రోత్సహించడం, సామాజిక పురోగతిని సాధించటం లో రేడియో టెలివిజన్ సాధనాలు తమదైన ముఖ్య పాత్రను వహిస్తున్నాయి . ఈ మాధ్యమాల ద్వారా భారతదేశం కీర్తి పతాకం సరిహద్దులు దాటి ప్రతిధ్వనిస్తూ, దేశ ఉజ్వల భవిష్యత్తును ప్రసారమాధ్యమాలు అంతర్భాగంగా మారాయి.



ప్రస్తుతం టీనేజర్లపై మీడియా చాలా లోతైన ప్రభావాన్ని చూపుతుంది ఈ ప్రభావం కత్తికి రెండు వైపులా పదును ఉన్నట్లుగా మంచి మరియు చెడు రెండు వైపులా ఉంది సోషల్ మీడియా ఫేస్బుక్, ట్విట్టర్ ఇలా అనేక రకాలైనటువంటి సైట్లు విద్యార్థులను అపసవ్యంగా మారుస్తున్నాయి చిన్నపిల్లలు ఈ సైట్‌కు బానిసలుగా మారి అనాలోచితంగా పనికిరానివారుగా, నైతిక విలువలు, చదువుపై ధ్యాస, భవిష్యత్తు పై దృష్టి లేకుండా తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటూ వివేకవంతులు సైతం అవివేకవంతులుగా మారుతున్నారు .స్మార్ట్ ఫోన్లు 4జి కనెక్షన్లు ఈ పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. కానీ వార్తాపత్రికలు, రేడియో టెలివిజన్ లాంటివి సరైన రీతిలో ఉపయోగించడం తో ఈ ప్రసారమాధ్యమాలు విద్యార్థులు ఉపయోగించడం ద్వారా వారి జ్ఞాన సముపార్జన సరైన రీతిలో కొనసాగి వారి మానసిక ఆరోగ్య పరిస్థితిని సైతం ప్రభావితం చూపుతుంది ఈ ప్రసార మాధ్యమాలు యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఒక భాగంగా మారుతాయి ఇప్పటికైనా పెద్దలు, యువత మేల్కొని పరిస్థితులు చేయి దాటిపోతున్న వేళ ఆకులు చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే చికిత్స కంటే నివారణ మంచిది అన్న రీతిగా ముందుగా మేల్కొని ఈ ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకొని యువత బలోపేతంగా మారాలని కోరుకుందాం...



**ఎన్ .సి .హెచ్ కృష్ణ జ్యోతి**

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- మహా ర్యాలీ రాస్తారోకో ధర్నా
- 2024 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి
- భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో
- బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకుడు పల్లగొల్ల రాందేవ్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22( జనం సాక్షి) :**
విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు పల్లగొర్ల రాందేవ్ బాబా డిమాండ్ చేశారు సోమవారం 500 మంది విద్యార్థులచే మహా ర్యాలీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న 7000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచ ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, నిర్వహించారు. అడుగడుగునా పోలీసులు అడ్డుకోవడంతో ధర్నా చేపట్టారు. ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్, వట్టెం మధు,నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు ప్రభుత్వం దూరం చేస్తుంది అని ఆరోపించారు.

100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది పాలన తీరు ఉందన్నారు. 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది అని మెగా డి ఎస్ సి 25వేల ఉద్యోగాలు ఇవ్వాలి గ్రూప్1,2,3, పోస్టుల టీఎస్ నుంచి టిజికి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరించారు. బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, మణికంఠ గౌడ్, వట్టెం మధు,నితీష్ కుమార్ ,నుచు మహేష్,నవీన్,సిద్దు, ఆకాష్,సతీష్, రమేష్, శ్రీకాంత్ మనోజ్, ఓం ప్రకాష్,బింగి దీపక్, రమాదేవి, మానస, సుప్రియ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

## మాకు అడ్డు ఎవరూ లేరు



- బిజెపి నాయకుడిపై స్థానిక బీఆర్ఎస్ కార్పొరేటర్ అనుచరుల దాడి
- చెలరేగిపోతున్న స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్పొరేటర్ అనుచరులు

**మహేశ్వరం జూలై 22 (జనం సాక్షి) :**
బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్‌లోని గాంధీనగర్‌లో నిన్న రాత్రి బిజెపి సీనియర్ నాయకులు, గాంధీనగర్ వాస్తవ్యులు మహేందర్ పై 29వ బీఆర్ఎస్ కార్పొరేటర్ అనుచరులు పిడిగుద్దులతో దాడి చేశారు దీంతో తీవ్ర గాయాలు పాలైన మహేందర్ అక్కడికక్కడే కుప్ప కూలి పోయాడు దీంతో మహేందర్ కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం నాదర్గుల్ లోని ప్రత్యూష హాస్పిటల్ కి తీసుకొని వెళ్లారు, విషయం తెలుసుకున్న లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆసుపత్రికి వెళ్లి మహేందర్ ని పరామర్శించి, స్థానిక మీర్పేట్ సిఐ కి కాల్ చేసి దాడి చేసిన వారిపై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో బిజెపి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి , కార్పొరేటర్లు బంగారు అనిత ప్రభాకర్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ , బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఉన్నారు.




## ప్రతి ఉద్యోగిపదవీకాలంలో ప్రజలకు చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ మరువలేనివి

### తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి

**మోమిన్ పేట జూలై 22 (జనం సాక్షి) :**
ప్రభుత్వ ఉద్యోగి తన పదవి కాలంలో ప్రజలకు చేసిన సేవలు ప్రజలు మరువలేనివి అని మోమిన్ పేట తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి పేర్కొన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే ఖాజా పాషా పూడూరు మండలానికి బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తన పదవీకాలంలో ప్రజలకు చేసిన సేవలు ప్రజలు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారని ఆయన అన్నారు తహసిల్దార్ కార్యాలయంలో ఏ పని అయినా సులువుగా ఎప్పటికప్పుడు చేసి పెట్టే ఖాజా పాషా ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లడం తనకు బాధగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు సర్వేయర్ వివిధ గ్రామాల వీఆర్ఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్, జూలై 22 (జనంసాక్షి) :**
శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతోమంది మధ్యతరగతి పేద కుటుంబాలకు తోడ్పాటు అందిస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది అభాగ్యులను ముఖ్యమంత్రి నేరుగా ఆదుకున్నట్లు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్, సీనియర్ నాయకులు నిరటి రాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, దండు ఇస్తారి, అనేగౌని శ్రీకాంత్ గౌడ్, రాజ్ కుమార్, కుమ్మరి నరసింహ, రాజు, మల్లికార్జున్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులూ.. గుంతల రోడ్లతో తస్మాత్ జాగ్రత్త

- శంషాబాద్ మున్సిపాలిటీ రోడ్లన్నీ గుంతలమయం
- గుంతల రోడ్లతో వాహనదారులు ఇబ్బందులు

**శంషాబాద్, జూలై 22 (జనంసాక్షి) :**
శంషాబాద్ మున్సిపాలిటీలోని బస్టాండ్ నుంచి నర్కుడ వెళ్లే ప్రధాన రహదారి అడుగు, అడుగు గుంతల మయంగా మారింది. గుంతల రోడ్లతో వాహనదారులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలి. కొద్దిపాటి నిర్లక్ష్యంగా వివరించారా ప్రమాదాలు తప్పవు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ నుంచి ప్రధాన రహదారి సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్ల వరకు అంతా గుంతల మయంగా మారింది. ఆదమరిషి వాహనాలు నడిపారో ప్రాణాలకే పెను ప్రమాదం. బస్టాండ్ నుంచి కిలోమీటర్ పొడవున గుంతల మయంగా రోడ్డు మారింది. రోడ్డులోని గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా శంషాబాద్ మున్సిపాలిటీ వాహనదారున్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు.



# బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి..

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

**బూర్గంపహాడ్ జూలై 22 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అండగా యువజన కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలంలోని వరదల సమీక్ష లో పాల్గొనేందుకు స్థానిక జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి బూర్గంపహాడ్ మీదుగా వెళుతున్న ఆయన మార్గమధ్యలో పాత గుమ్మూరు వద్ద ఆగి గోదావరి వరదలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మందా నాగరాజు, కైపు శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ అడ్వకేట్ భజన్ సతీష్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజన ప్రసాద్, దాసరి సాంబ తదితరులు ఉన్నారు.





# ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

## నలగొండ బైపాస్ నిర్మాన్నాని త్వరగా చేపట్టాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**నల్గొండ బ్యూరో,జులై 22,(జనంసాక్షి):** రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఆర్ఆర్ ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) పనులను వేగవంతం చేయడంతో పాటు,నలగొండ బైపాస్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని, జాతీయ రోడ్డు రవాణా,జాతీయ రహదారుల (మోర్త్) శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్‌ను రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ట్రోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.సోమవారం ఢిల్లీలోని మోర్త్ కార్యాలయంలో అనురాగ్ జైన్ తో మంత్రి పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణ పనుల పై సుదీర్ఘంగా చర్చించారు. చర్చించిన అంశాలలో ప్రధానంగా ఆర్ ఆర్ ఆర్,భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన సందర్భంగా టెండర్లు పిలిచి పనులను ప్రారంభించేందుకు కావలసిన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.అదేవిధంగా నల్లగొండ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు ఎస్ ఆర్ సి మీటింగును ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలవాలని పేర్కొన్నారు. నల్లగొండ పట్టణ పరిధిలో ఎన్ ఎచ్ 565 పై, వివిధ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఎఫ్ఓబి లేకపోవడంతో ప్రధాన రహదారుల పై ప్రమాదాల బారిన పడుతున్నారని మంత్రి అనురాగ జైన్ దృష్టికి తీసుకెళ్లారు.పాఠశాలల విద్యార్థుల సమస్యపై ప్రధానమంత్రి కార్యాలయంలోను విజ్ఞప్తి చేశారు. పిఎంఓ సైతం పరిస్థితిని చక్కదిద్దాలని కోరిందని మంత్రి చెప్పారు.దీనిలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ రు.9 కోట్లతో ఎఫ్ఓబిని ఏర్పాటు చేసేందుకు అంచనాలను రూపొందించాలని వివరించారన్నారు.ఎస్ ఎఫ్ సి సమావేశం నిర్వహించి టెండర్ పార్టీ ప్రారంభిస్తే ఈ పనులన్నీ పూర్తి అవుతాయని మంత్రి జైన్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన జైన్ వారం రోజులలో ఎస్ ఎఫ్ సి ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే ప్రక్రియను సాధ్యమైనంత త్వరలో చేపట్టాలని మంత్రి కోరిన విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించారన్నారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచంద్ర, సంబంధిత అధికారులు ఉన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల జూలై 22 (జనంసాక్షి):** మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల పరిధిలోనీ 72 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా నిలుస్తుందనీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6గ్యారంటీ పథకాలను అమలు చేయడం పకడ్బందీగా అమలు చేస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందనీ తెలిపారు. ధర్మారెడ్డి పిలాయి పల్లి కాలువల మరమ్మత్తులు పూర్తయితే మండలంలోని వ్యవసాయ భూములు సస్యశ్యామలం అవుతాయన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వచ్చే సార్వత్రిక ఎన్నికల లోపు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,ఎమ్మార్వో జి.కృష్ణ, కౌన్సిలర్లు పందిరి గీతా రమేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, జిల్లా నాయకులు పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహా, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకన్న,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, (ఎన్నారై)దుబ్బాక అమరేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్,కోనేటి యాదగిరి,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,మిర్యాల నరేష్,చెరుకు సైదులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ, జులై 22(జనంసాక్షి)** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 70 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు, వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మద్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రత లకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

నల్లగొండ బ్యూరో,జులై 22, (జనంసాక్షి) జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.విధులలో సమయపాలన పాటించాలని,పనిలో నాణ్యత ఉండాలని అన్నారు.రెగ్యులర్ పనులతో పాటు,ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయవద్దని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూజిల్లా అధికారులు కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని,పనిలో నాణ్యత ఉండేలా చూడాలని,పరిపాలన పట్ల,జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని, పనివేళల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని అన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని,ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని అన్నారు.కాగా ఈ సోమవారం సైతం ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పెన్షన్లు, భూముల సర్వే,సదరం సర్టిఫికెట్లు,భూముల వ్యవహారాలు,వ్యక్తిగత విషయాలు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులను సమర్పించారు.ఆశ వర్కర్లు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, మండల,గ్రామ స్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులు వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఫిర్యాదుల పరిష్కారం పై పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని,ఒక వేళ పిర్యాదు పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలను తెలియజేయాలని అన్నారు. సోమవారం (96) ఫిర్యాదులను ప్రజలుసమర్పించారు.ఇందులో రెవెన్యూకు సంబంధించి 53 రాగా తక్కిన 43 వివిధ అంశాలకు సంబంధించి ఉన్నాయి.జిల్లా కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,,స్పెషల్ కలెక్టర్ నటరాజ్,జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, జూలై22:(జనంసాక్షి) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. స్వీకరించిన ఆర్జీలను పరిష్కారం, తిరస్కరణకు గురైతే, కారణం అర్జీదారునికి తెలుపాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను పరిష్కారానికి ఆదేశిస్తూ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. కూసుమంచి మండలం, జీళ్ళచేరువు గ్రామా నికి చెందిన అంబాల నరసయ్య, గ్రామంలో ఇండ్ల స్థలాలకు తాను భూమి ఇచ్చినట్లు, తన కు 3 ప్లాట్లు కేటాయించి, పట్టా ఇవ్వ వలసినదిగా కోరగా, కూసుమంచి తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామం నుండి బోడా బాబు, సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి, తన అనుమతి లేకుండా భూక్యా మాదా పేరుపై వచ్చిందని, అట్టి పాస్ బుక్ రద్దు చేసి తన పేరున ఇవ్వగలందులకు కోరగా, తహసీల్దార్ ని విచారణ కై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామం నుండి టీచర్స్ కాలని వాసులు, సర్వే నెం. 165/అ, 166/ఆ నందు అనుమతి లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా జి ప్లస్ 4 నిర్మాణం జరుగుతున్నట్లు, చర్యలకై కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పుట్టకోట గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం నుండి చిన్నంశెట్టి రామారావు, తాను మరుగుజ్జు నని, ఏ పని చేయలేనని, ఉపాధికల్పన కు కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ని తగుచర్యకై ఆదేశించారు. తల్లాడ మండలం మల్సూర్ తాండ గ్రామం నుండి భూక్యా రాజగోపాల్, తనకు మీ సేవ కేంద్ర మంజూరు కు కోరగా, ఇడిఎం ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక శ్రీనివాస నగర్ నుండి యు. దేవి, తనకు జీవో 58 ద్వారా ఇంటిస్థలం ఇచ్చియున్నారని, అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు మంజూరు ఇవ్వ గలందులకు కోరగా, జెడ్పి సిఇఓ ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామం నుండి కె. సుభద్ర, తమకు ప్రభుత్వం 1.14 ఎకరాల భూమి ఇచ్చినట్లు, అట్టి భూమి తమ స్వాధీనం లోనే ఉందని, పట్టా పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

### తులం బంగారం ఎప్పుడు ఇస్తారో

### కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెన్ పహాడ్ జూలై 22 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు, సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు తాము అమలు చేసిన లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని లబ్ధిదారులకు అందించాల్సిన చెక్కులను బంగారం ఇస్తారేమోనని ఇన్ని దినాలు ఆపవలసి వచ్చిందని తెలిపారు, కల్యాణ లక్ష్మి పథకం కింద మొదటగా 50 వేల రూపాయలను వివాహం చేసుకున్న ప్రతి మహిళకు అందించి దానిని దశలవారీగా 75 వేలకు పెంచి అనంతరం లక్ష 116 లకు పెంచడం జరిగిందని, మొదట షాద్ ముబారక్ పేరుతో ముస్లింలకు మాత్రమే ఇచ్చేవారని అలాంటిది పేద మహిళలకు అందరికీ ఎస్సీ ఎస్టీ, బిసి ఓసి అని తేడా లేకుండా అందరికీ తమ ప్రభుత్వంలో అందించామని అదే అమౌంట్ను ఈ ప్రభుత్వం కూడా అందించటం చేస్తుందని అన్నారు, రైతులకు ఇటీవల అందించిన మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ లో అన్ని అవకతవకలేనని మండలంలో 5 వేలకుపైగా ఉన్న రైతులకు కేవలం 2680 మందికి మాత్రమే మొదటి విడత రుణమాఫీ జరిగిందని అది కూడా ప్రణాళిక బద్దంగా లేదని తెలిపారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక మొత్తంలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి విడతల వారీగా రుణమాఫీ చేపట్టడం అందులో రైతులందరికీ సమ న్యాయం జరగకపోవడం రైతులు గమనిస్తూనే ఉన్నారని అన్నారుఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు నాతాల జానకి రామిరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు,ఆర్ఐ దైదస్వప్న, జూనియర్ అసిస్టెంట్ నజీర్, నాయకులు మామిడి అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, గోపగాని వెంకట్ నారాయణ, మారిపెద్ది శ్రీనివాస్, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, భాష, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, జూలై 22:(జనంసాక్షి) ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి, ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు. వైద్యాధికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ, వారికి మెరుగైన సేవలు అందించి, వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ లు డా. బి. రాంబాబు, డా. రాథోడ్ వినాయక్, డా. అమర్ సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విపణి




## బడ్జెట్‌కు ముందు అప్రమత్తత.. నష్టాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. మంగళవారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు.
దీంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మార్కెట్ అంచనాలు అందుకోని కారణంగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ విషయంలో ఏమైనా మార్పులు చేస్తారా అనే దానిపై దేశీ, విదేశీ మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
సెన్సెక్స్ ఉదయం 80,408.90 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,604.65) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 80100.65- 80800.92 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ చివరికి 102 పాయింట్ల నష్టంతో 80,502 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 21.65 పాయింట్ల నష్టంతో 24,509.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.67గా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడగా.. కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, ఎస్‌బీఐ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 82.56 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,406 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



## అనంత్- రాధిక వివాహ వేడుక్‌లో సామూహిక వివాహాలు..



మంబయి: ఇటీవల జరిగిన అనంత్- రాధిక వివాహ వేడుక దేశమంతా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నలుగురికీ గుర్తుండిపోయేలా సుదీర్ఘ కాలం పాటు సాగిందీ పెళ్లి వేడుక.దేశ, విదేశీ ప్రతినిధులు సందడి చేసిన ఈ వేడుకల్లో సంప్రదాయానికీ పెద్దపీట వేసింది ముకేశ్ అంబానీ కుటుంబం. అన్నదానం, సామూహిక వివాహాలు నిర్వహించి దాతృత్వాన్ని చాటుకుంది. పది కాలాల పాటు గుర్తుండిపోయేలా నిర్వహించిన ఈ వేడుకకు సంబంధించి 10 ఆసక్తికర విశేషాలివే..

అనంత్- రాధిక వివాహ వేడుకకు ప్రధాని మోదీ స్వయంగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మోదీ రాక ఈ వేడుకకు కొత్త శోభ తీసుకొచ్చింది. ఈ వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులైన చంద్రబాబు, పవన్ కల్యాణ్, మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్ వంటి వారు హాజరయ్యారు. సిద్ధాంతపరంగా వైరుధ్యాలు కలిగిన వేర్వేరు పార్టీ నేతలు ఈ వేడుకకు హాజరవ్వడం విశేషం.

అనంత్- రాధిక వివాహ వేడుకలో సంప్రదాయాలకు పెద్దపీట వేశారు. సంగీత్, మెహందీ, హల్దీ వేడుకలతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పట్ల నూతన వధూవరులకు ఉన్న గౌరవాన్ని ఇది తెలియజేస్తోంది. జగద్గురు రామభద్రాచార్య, స్వామి సదానంద సరస్వతి, స్వామి అవిముక్తేశ్వరనందా, ధీరేంద్ర కృష్ణ శాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ఈ వేడుకకు హాజరై వధూవరులకు వేద ఆశీర్వచనం అందించారు.

భారత సంస్కృతి, సంప్రదాయాలను అనుసరిస్తూ ఎంతో ఆడంబరంగా నిర్వహించిన ఈ వివాహ వేడుక దేశంతో పాటు యావత్ ప్రపంచం దృష్టినీ ఆకర్షించింది. అంబానీ కుటుంబంలో జరిగిన ఈ పెళ్లితో వస్తువులు, సేవలకు గిరాకీ ఏర్పడింది. ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్న తరహా పరిశ్రమలకు ఊతం లభించింది.

ఈ వివాహ వేడుకలో అంబానీ కుటుంబం 'మేకిన్ ఇండియా' స్ఫూర్తిని చాటింది. స్థానిక వ్యాపారులకు మద్దతు ఇవ్వడంతో పాటు ఇతర మరిన్ని సంపన్న కుటుంబాలకు స్ఫూర్తిగా నిలిచింది.

వివాహ వేడుకకు చాలా రోజుల ముందే జామ్‌నగర్‌లో ప్రీ వెడ్డింగ్ వేడుకలను అంబానీ కుటుంబం నిర్వహించింది. ఇది స్థానికంగా ఆర్థిక వృద్ధికి దోహదం చేసింది. హోటళ్లు, రెస్టారంట్లు, రవాణా సౌకర్యాలు, దుకాణదారుల ఆదాయంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను మెరుపరిచింది. నిరుపేద కుటుంబాలకు చెందిన 50 జంటలకు అంబానీ కుటుంబం దగ్గరుండి వివాహం జరిపించింది. వారికి బంగారం, దుస్తులను కానుకగా అందించింది. భవిష్యత్‌లోనూ మరిన్ని జంటలకు అండగా ఉంటామని తెలిపింది.అంబానీ కుటుంబం 40 రోజుల పాటు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. వేలాది మంది ఆకలిని తీర్చింది. సమాజ సేవ, దాతృత్వంలో అంబానీ కుటుంబం ముందువరుసలో ఉంటుందనడానికి ఇదే నిదర్శనం.

ప్రీవెడ్డింగ్, వెడ్డింగ్ కార్యక్రమాల్లో బాలీవుడ్ తారల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తారా లోకం ఇలా ఒక చోట చేరడం అభిమానులనూ అలరించింది. ఈ కార్యక్రమానికి కొత్త వన్నె తెచ్చింది. సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ మేకిన్ ఇండియా స్ఫూర్తితో సమాజ హితం కోరుతూ ఆడంబరంగా నిర్వహించిన ఈ వివాహ వేడుక ఇంతకముందెన్నడూ జరగదూ జరగబోదూ అంటే అతిశయోక్తి కాదేమో. నభూతో నభవిష్యతి అంటే ఇదేనేమో!!

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.2 | ₹ 5.22 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| ₹67,700 (22 క్యారెట్లు) | ₹73,850 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹68,250 (22 క్యారెట్లు) | ₹ 74,450 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 96,000

## కారు రుణాలపై ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎంతెంత?



భారత్‌లో కార్లు కొనేవారి సంఖ్య గత కొన్నేళ్లుగా బాగా పెరిగింది. మధ్య తరగతి ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరగడం, దాదాపుగా అన్ని బ్యాంకులు కార్ల కొనుగోలుకు విరివిగా రుణాలు ఇవ్వడం పెరుగుదలకు ముఖ్య కారణం.బ్యాంకులు క్రెడిట్ స్కోర్ 750, ఇంతకంటే ఎక్కువ ఉన్నవారికి తక్కువ వడ్డీ రేట్లకే రుణాలు ఇస్తున్నాయి. చాలా బ్యాంకులు సాధారణంగా కారు ఆన్-రోడ్ ధరలో 80-90%వరకు రుణాన్ని మంజూరు చేస్తాయి. రుణాలు తీసుకునే ముందు వడ్డీ రేట్లతో పాటు, బ్యాంకు పాలసీల ప్రకారం మారే ప్రాసెసింగ్ ఫీజులు, రీపేమెంట్ ఛార్జీలు మొదలైన ఇతర ఛార్జీల గురించి తెలుసుకోవాలి.కార్ల రుణాలపై కొన్ని ప్రముఖ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్లు కింది పట్టికలో చూడండి.

## యూట్యూబ్‌లో అంతరాయం.. యూజర్ల ఫిర్యాదు

గూగుల్‌కు చెందిన ప్రముఖ వీడియో ప్లాట్‌ఫాం యూట్యూబ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. యూట్యూబ్ యాప్, వెబ్‌సైట్‌లో ఈ అంతరాయం ఏర్పడింది.వీడియోలు అప్‌లోడ్ కావడం లేదంటూ పలువురు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమస్య ప్రారంభమైంది. ఈ అంతరాయానికి గల కారణమేంటన్నది తెలియ రాలేదు. యూట్యూబ్ దీనిపై ఇంకా అధికారికంగా స్పందించ లేదు. కేవలం వీడియోల అప్‌లోడింగ్ విషయంలోనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో చిన్నపాటి సాంకేతిక సమస్య అయి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. కాసేపట్లో సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.



## ఎపి అసెంబ్లీలో ఆసక్తికర ఘటన

### జగన్‌తో ఎమ్మెల్యే రఘురామ భేటీ

**అమరావతి,జూలై22 (జనంసాక్షి):**
ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మాజీ సీఎం జగన్, తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు మధ్య సంభాషణ జరిగింది. సమావేశాలు జరిగినన్ని రోజులూ సభకు రావాలని జగన్‌ను రఘురామ కోరగా.. హాజరవుతానని ఆయన బదులిచ్చారు. వాళ్లిద్దరూ ఇంకా ఏం మాట్లాడుకున్నారనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో వైకాపా ఎంపీగా ఉంటూనే రఘురామ అప్పటి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వైకాపా ప్రభుత్వం, జగన్ తీరును ఎప్పటికప్పుడు ఎండగట్టేవారు. ఈ క్రమం లో రఘురామ అరెస్ట్ తదితర పరిణామాలు జరిగాయి. ఆ తర్వాత కూడా ఆయన వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలో జగన్, రఘురామ ఏం మాట్లాడుకున్నారనేదానిపై చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్‌ను ఆయన ఛాంబర్‌లో భాజపా ఎమ్మెల్యేలు కలిశారు. చాలా మంది వైకాపా నేతలు భాజపా వైపు చూస్తున్నారనే అంశంపై వారి మధ్య కాసేపు చర్చ జరిగింది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆ పార్టీ నేతలు తెలిపారు. అలాంటిది ఏదైనా ఉంటే ఉమ్మడిగా నిర్ణయిద్దామని చెప్పారు.

## ప్రజలు బుద్ధ చెప్పినా మారని జగన్

### తత్వం బోధపడినట్లు లేదని పవన్ వ్యాఖ్య


**అమరావతి,జూలై22 (జనంసాక్షి):**
ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కూటమి శాసనసభ పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమి అవాస్తవాలు చెప్తూ కుట్రలకు తెరలేపుతున్నారని విమర్శించారు. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ, గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలమని ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం అతని అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. ఎల్లకాలం అధికారంలో కొనసాగుతామనే భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా ఇంకా తనే సీఎం అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. తాను, జనసేన పార్టీ నూటికి నూరు శాతం సహకరిస్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. చంద్రబాబు అధ్యక్షతన శాసనసభా పక్షం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చించారు. తొలి రోజునే సభలో వైసీపీ చేసిన ఆందోళనను పలువురు సభ్యులు ప్రస్తావించారు. జగన్ సహా వైసీపీ సభ్యులు అసహనంతో ఉన్నారని కొందరు సభ్యులు వ్యాఖ్యానించారు. పోలీసులపై ఈ స్థాయిలో విరుచుకుపడి తనలోని అసహనాన్ని జగన్ బయటపెట్టుకున్నారని పలువురు జనసేన ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు.



## దెబ్బతిన్న ఎపిని పునరుజ్జీవంప చేస్తాం

- గత ఐదేళ్లలో విధ్వంస పాలనతో అభివృద్ధి కుదేలు
- 60 శాతం మేరకు తగ్గిన మూలధన వ్యయం
- మూడు రాజధానుల పేరుతో అమరావతి విధ్వంసం
- యువత, నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశా నిస్పృహలు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తమ ముందున్న లక్ష్యం
- ఉభయ సభలను ఉద్దేశించి
- గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం

**అమరావతి,జూలై22 (జనంసాక్షి):**
ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ నాయకుడని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. విభజన వల్ల ఏపీకి నష్టం కలిగింది. రాజధాని హైదరాబాద్‌ను కోల్పోయాం. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఏపీ అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు నష్టాలను చవిచూశాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. మార్పు కావాలని ప్రజలు ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉందని గవర్నర్ అన్నారు. గత ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోలేదు. రాష్ట్ర మూలధన వ్యయం 60 శాతం మేరకు తగ్గింది. జల వనరులు, రవాణా, రోడ్లు, భవనాలు వంటి శాఖలను నిధుల కొరత వెంటాడుతోంది. ఫలితంగా జల వనరులపై మూలధన వ్యయం 56 శాతం మేరకు తగ్గింది. రోడ్లు, భవనాల్లో 85 శాతానికి తగ్గింది. రాష్ట్ర సొంత పన్ను రెవెన్యూ వార్షిక వృద్ధి రేటు 12.8 శాతం నుంచి 8.1 శాతానికి పడిపోయింది. రెవెన్యూ వ్యయం 7.8 శాతం నుంచి 10.5 శాతానికి పెరగ్గా మూలధన వ్యయం వృద్ధి 26.4 శాతం నుంచి 3.4 శాతానికి క్షీణించిందని పేర్కొన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర బిందువుగా భావించిన అమరావతి రాజధాని ప్రాంతం పూర్తిగా నాశనమైంది. అమరావతి కలను నీరుగార్చే ప్రయత్నం చేస్తూ, ప్రభుత్వం వికేంద్రీకరణ పాలన ముసుగులో మూడు రాజధానుల ఆలోచనతో ప్రజలను గందరగోళానికి గురిచేసింది. ఇలాంటి విధ్వంసకర నిర్ణయాలు, వాటి పర్యవసానాలను పట్టించుకోకపోవడం యువతలో, ఉద్యోగార్థులలో అశాంతికి దారి తీసిందని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు అనుకూలంగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. భారతదేశపు రైస్ బౌల్ 'అన్నపూర్ణ'గా ప్రసిద్ధి చెందిన ఈ రాష్ట్రం ఆహార భద్రతను కల్పించడంలో ఇతర రాష్ట్రాలకు మద్దతునిస్తుంది. స్వయం సహాయక బృందం విధానంలో అగ్రగామిగా,పేద మహిళల్లో పారిశ్రామికతత్వం, ఆదాయ మరియు పొదుపు విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఒక ఉదాహరణగా నిలిచింది. సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించడం అనేది రాష్ట్రం దార్శనికతకు మూలస్తంభం అన్నారు. పారదర్శకత లోపించిన గత ప్రభుత్వ దుష్పరిపాలన, గత ఐదేళ్ళ పాలనలో వ్యవస్థల వైఫల్యాలు వివరించేందుకు శ్వేతపత్రాలను విడుదల చేసింది. తగ్గిన రాష్ట్ర ఆదాయం ఫలితంగా అత్యవసరంగా చేయాల్సిన కనీస చెల్లింపు బాధ్యతా వ్యయాన్ని భరించడం నూతన ప్రభుత్వానికి కష్టతరంగా మారింది. జీతాలు, పింఛన్ల భారీ బకాయిలు, సుమారు రూ.10 లక్షల కోట్ల రుణ భారానికి రుణం తిరిగి చెల్లింపులు. విద్యుత్ రంగ బకాయిల చెల్లింపులు, పౌర సరఫరాలు, ఇతర అప్పుల చెల్లింపులు సవాలుగా మారడంతో గత ఐదేళ్లలో మొత్తం అప్పులు రెట్టింపు కంటే మించిపోయాయని అన్నారు. ప్రభుత్వ పరిపాలనను తిరిగి గాడిలో పెట్టడం చాలా సవాలుతో కూడుకున్న పని అని



పేర్కొన్నారు.ఇప్పటికే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడం ప్రారంభిం చిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డిఎస్సి, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, పింఛన్లను పెంపు స్కిల్ గణన ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చామని అన్నారు. పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రూ.5 లకే అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారం ఇవ్వడం వంటి ట్రేడ్మార్క్ పాలన ప్రారంభించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో అన్ని ప్రయత్నాలను చేస్తుందని గవర్నర్ విశ్వసించారు. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి సహా కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేయూతను అందించి రాష్ట్రానికి ఉదారంగా సహాయాన్ని అందించాలని విజ్ఞప్తులు చేసినట్టు పేర్కొన్నారు. ఆందోళనకరమైన ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించే మార్గాలను అన్వేషించడానికి సమిష్టి ఆలోచన, మేధావులు, విద్యావేత్తలతో విస్తృతమైన చర్చలు అవసరమన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ అనే నూతన అభివృద్ధి నమూనా దృష్ట్యా స్వల్ప, మధ్యస్థ, దీర్ఘకాలిక ప్రణాళికల అభివృద్ధి వ్యవస్థను పునఃప్రారంభించే మార్గాలను అన్వేషించాలి. ఐదేళ్ళలో జరిగిన వాస్తవ నష్టం ఇంతవరకు బహిరంగ చర్చకు రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు విభిన్నమైన, క్లిష్టతరమైన పరిస్థితుల్లో ఉన్నామని, అధికారంలోకి వచ్చామన్న సంతోషం ఎవరిలో లేదన్నారు. ప్రజల ఆకాంక్షలు తక్షణమే నెరవేర్చే మార్గం కూడా లేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, అర్థవంతమైన చర్చల తరువాత బ్జడెట్‌కు వెళ్ళాలని ప్రభుత్వం తేల్చి చెప్పింది. కష్టాలను చూస్తూ కుంగిపోవడం కంటే ఉన్న అవకాశాలను వినియోగించుకొని ప్రజలకు న్యాయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వం ముందు ఉన్న కర్తవ్యమని గవర్నర్ తన ప్రసంగంలో తెలిపారు.

# జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

## ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే

### మహిళలపై దారుణం

అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది.
ఆఫ్రికా దేశమైన సూడాన్ లోని ఒమ్దుర్‌మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితి ఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారిపోగా.. దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది.
ఇక్కడ ఫ్యాక్టరీల్లోనే వారు అత్యధిక ఆహార నిల్వలు ఏర్పాటుచేశారు. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు.
గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది. అప్పట్లో సైన్యం, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య ఘర్షణ ఈ సివిల్ వార్‌కు దారితీసింది. రెండు వర్గాలు తమను లైంగికంగా వేధిస్తున్నట్లు మహిళలు గగ్గోలు పెడుతున్నారు. అంతేకాదు.. ఖాళీ ఇళ్లల్లో మిగిలిపోయిన వస్తువులను తీసుకోవాలన్నా మహిళలు సైనికుల కోర్కెలు తీర్చాల్సిందే. ''ఇటువంటి పరిస్థితి పగవాళ్లకు కూడా వద్దు. కేవలం నా బిడ్డల ఆకలి తీర్చడానికే నేను వారు చెప్పినట్లు చేయాల్సివచ్చింది'' అని ఓ మహిళ ది గార్డియన్ పత్రిక వద్ద వాపోయింది.
కొందరు సైనికులు పాడుబడిన ఇళ్ల వద్దకు మహిళలను తీసుకొచ్చి వరుసగా నుంచోపెట్టి.. నచ్చినవారిని ఎంచుకొంటున్న దృశ్యాలను తాము చాలా చూశామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 21 ఏళ్ల ఓ మహిళ సైనికులు చెప్పినట్లు చేయడానికి అంగీకరించకపోవడంతో ఆమె కాళ్లకు నిప్పుపెట్టారని స్థానికులు వివరించారు.





## బీసీ సమస్యలు పట్టని ప్రభుత్వం

**ముస్తాబాద్ జులై 22 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ లో బీసీ డిక్లరేషన్ చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఎనిమిది నెలలు, గడిచినప్పటికీ బీసీలను పట్టించుకోకుండా, కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చిగురు వెంకన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేష్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇకనైనా బీసీలను జనగణన చేయాలని కోరడం జరిగింది. భాగంగా బిజెపి సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస రావు , కస్తూరి కార్తీక్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఏదునూరి గోపి ఇదుగురాళ్ల సురేష్ ,కాసోడీ రమేష్ , మద్దికుంట రమేష్ , జింక సాయి , దాసోజు శ్రీనివాస్ చారి , గున్నాల రమేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## ఆవేశానికి అక్షరాన్ని తొడిగిన దాశరథి కృష్ణమాచార్య



**రాయికల్ జులై22 (జనంసాక్షి):** ఆవేశానికి అక్షరాన్ని తొడిగిన కవి దాశరథి కృష్ణమాచార్య అని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో సోమవారం ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాశరథి చిత్రప టాన్ని పూలతో అలంకరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాశరథి నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అనేక రచనలు చేశారని తెలిపారు.అగ్నిధార రుద్రవీణ మహాంధ్రోదయం వంటి ప్రసిద్ధ రచనలు చేశారని చెప్పారు.నాటిపాలకులు అతన్ని నిజామాబాద్ జైలు లో బంధిస్తే జైలు గోడల మీద పద్యాలు రాశారని అన్నారు .మంచి సాహిత్యం గల అనేక సినిమా పాటలు అందించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం చివరి ఆస్థాన కవి దాశరథి అని వివరించారు.కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు రాష్ట్ర సాహిత్య అవార్డులు అందుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.రాజశేఖర్ ఉపాధ్యాయులు జె.రాజేశం, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ ఐడితో మహిళకు వేధింపులు

**రుద్రంగి జూలై 22(జనంసాక్షి):** తన ప్రొఫైల్ పెట్టి ఫేక్ స్నాప్ చాట్ అకౌంట్ ప్రారంభించి మహిళకు మెసేజ్ లు పెట్టడంతో పాటు తనకు ఇబ్బందులు కలిగించిన గుర్తు తెలియని వ్యక్తులను పట్టుకోవాలని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ద్యావల దినేష్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు రుద్రంగి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు ఫేక్ ప్రొఫైల్తో స్నాప్ చాట్ మెసేజ్ లు పెడుతూ మహిళకు, యువకునికి ఇబ్బందులు కలిగించిన గుర్తు తెలియని వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.





# ఐయూఐ విధానంపై అవగాహన

**రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో వైద్యవిద్యార్థులకు సదస్సు • రెనే హాస్పిటల్ డా॥ బంగారి రజనీ ప్రియదర్శిని**

**కరీంనగర్ బ్యూరో, జులై 22 (జనంసాక్షి) :** సీనియర్ గైనకాలజిస్ట్ , ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని అధ్వర్యంలో వైద్య విద్యార్థులకు ఐ.యు.ఐ చికిత్స విధానం గురించి అవగాహన సదస్సు స్థానిక రెనే హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతిమ వైద్య కళాశాల గైనకలాజి డిపార్ట్మెంట్ హెచ్ ఓడి డా.సత్యాప్రభ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సదస్సులో వైద్య విద్యార్థులకు ఐయుఐ చికిత్సా విధానం గురించి డా.బంగారి రజనీ ప్రియదర్శిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డా.రాజేందర్ మగవారి లో ఇన్ఫర్టిలిటి చికిత్సా విధానాలు గురించి అవగాహన కల్పించారు.ఈ సదస్సులో ఐ యు ఐ ల్యాబ్ నిర్వహించడానికి ఉండవలసిన పరికరాలు, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు కలిగి ఉండాలి అన్న విషయాల గురించి విద్యార్థులకు తెలియచేయడం జరిగింది. డా.అవనిజ మాట్లాడుతూ... ఈ ఐవిఎఫ్ చికిత్సా విధానం లో ముఖ్యంగా పేషెంట్ కౌన్సెలింగ్ అంటే చికిత్సా విధానం పట్ల వారికి సరైన అవగాహన కల్పించడం అనేది ముఖ్యమైన అంశం అని తెలిపారు. రెనే హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ ఐవిఎఫ్‌చికిత్స అందించడంతో పాటు వైద్య విద్యార్థులకు దీనిపట్ల ఇలాంటి విద్యా సద స్సులు నిర్వహించడం అనేది అభినందనీయమన్నారు. సీనియర్ స్త్రీల వై ద్య నిపుణురాలు డా. ఆది శ్రీదేవి, డా.మౌనిక, ప్రతిమ, చలిమెడ వైద్య వి ద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోండి



**లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు • బాధితులకు ఎమ్మెల్యే జీతం నుంచి ఆర్థిక సాయం**

**వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పనులన్నీ పూర్తి చేయండి: హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్, జులై 22 (జనంసాక్షి):** హుజురాబాద్ నడిబొడ్డున ఉన్న చిరు వ్యాపారుల షాపులు అగ్ని ప్రమాదంలో 31 షాపులు దగ్ధమై రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, యాక్షన్ డ్రామాలు ఆపి వారికి నష్టపరిహారాన్ని అందించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లోని పాపారావు బొంద వద్ద చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడు తూ...హుజురాబాద్ నడిబొడ్డున షార్ట్ సర్క్యూట్ జరిగి 30 షాపులకు అగ్నిప్రమా దంలో చిరు వ్యాపారుల షాపులు దగ్ధం కావడం బాధాకరమన్నారు. చిరు వ్యాపారుల జీవనాధారమైన షాపులు దగ్ధమైన విషయం తెలిసి గుండె బరువు ఎక్కిందని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వచ్చి వారికి ఏదైతే మాట ఇచ్చాను దాని ప్రకారమే నా జీవితంలో నుంచి ఒక్కో షాపుకు పదివేల చొప్పున 3 లక్షల పదివేల ఇచ్చానని, పునర్నిర్మాణం కోసం కూడా లక్ష రూపా యలు అందించానన్నారు. వ్యాపారుల కుటుంబాలు బాగుండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అగ్ని ప్రమాదం జరిగిన ప్రభుత్వం స్పందించలేదని కనీసం మంత్రి కూడా ఇటువైపు తొంగి చూడకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వాళ్లకు పర్మినెంట్ షెటర్లు వేయాలని ఆయన అన్నారు.నష్టపరిహారంపై ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ సెషన్ వారికి ఆగుతానని అప్పటి వరకు కూడా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇచ్చి వారికి సాయం అందించకపోతే తర్వాత ప్రభుత్వంపై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వర్షాల వల్ల గొల్లపల్లిలోని బ్రిడ్జ్ పూర్తిగా పాడైపోయిందని, దీంతో రాకపోకలు కూడా నిలిచిపోయాయని వెంటనే దాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాచన పెల్లి గ్రామంలో ఊరు కుంట చెరువు తెగిపోయే ప్రమాదం ఉందని, చెరువు అవతల 1000 ఎకరాల భూమి ఉంటుందని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా పెద్ద పాపాయిపల్లి ఎల్లమ్మ చెరువు కూడా నీరు ఎక్కువ పోతుందని కట్టతెగే ప్రమాదం ఉందని వెంటనే వీటన్నిటి పనులు పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, కేసిరెడ్డి లావణ్య, నరసింహారెడ్డి, మొలుగు సృజన పూర్ణచందర్, రమాదేవి, అపరాధ ముత్యం రాజు, ప్రతాప మంజుల కృష్ణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జూకంటికి దాశరథి పురస్కారం



**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందంకళ హర్షం**

సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మక దాశరథి సాహితీ పురస్కారం ఈ సంవత్సరం సిరిసిల్ల వాసి అయిన ప్రముఖ కవి జూకంటి జగన్నాథం పొందిన సందర్భంగా సోమవారం సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి దంపతులు జూకంటి జగన్నాథంను మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రముఖ కవి రచయిత జూకంటి జగన్నాథంకు రాష్ట్ర ప్రభుత్వ అత్యుత్తమ సాహితీ పురస్కారం శ్రీ దాశరథి కృష్ణమాచార్య పురస్కారం లభించడం ఎంతో గర్వకారణం అని అన్నారు.దాదాపుగా మూ డు దశాబ్దాలకు పైగా జూకంటి జగన్నాథం వారి కవిత ప్రస్థానాన్ని కొనసాగిస్తూ శ్రమ దోపిడీ, రాచరికపు వ్యవస్థ, ప్రభుత్వ వైఫల్యాలు ఇలా మొదలగు అంశాలపై కవి తలు రచనలను కొనసాగిస్తూ ప్రజలను చైత న్యపరిచి ప్రజలచే మట్టికవి అని పిలి పించుకొని దాదాపు ఇప్పటివరకు 11 అత్యు త్తమ పురస్కారాలను పొందిన మహాను భావుడు జూకంటి జగన్నాథం అని కొని యాడారుతెలంగాణ రాష్ట్ర అత్యుత్తమ శ్రీ దాశరథి కృష్ణమాచార్య పురస్కారం పొందిన సందర్భంగా జూకంటి జగన్నాథంను సన్మా నించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

## బీహార్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వలేం

లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జేడీయూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే.. తాము ప్రత్యేక ప్యాకేజీని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడీ విమర్శలు గుప్పించింది. 'కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జేడీయూ ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి' అని ఎద్దేవా చేసింది.

# పారమిత విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**కరీంనగర్ బ్యూరో, జులై 22 (జనంసాక్షి) :** టెడ్ నెక్స్ట్ కార్యక్రమానికి ఎంపికైన స్థానిక నగరం లోని పారమిత టెడ్ ఎడ్ క్లబ్ కు చెందిన విద్యార్థిని కన్నం వర్షిణిని జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. వర్షిణి అక్టోబర్ 22 నుండి 24 వరకు అమెరికా లోని అట్లాంటా లో జరగబోయే టెడ్ నెక్స్ట్ సమావేశంలో అతిథిగా పాల్గొననుంది. వర్షిణి 2019 వ సంవత్సరంలో తన మొదటి టెడ్ ఎడ్ టాక్ లో " తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ఎలా అర్థం చేసుకోవాలి " అనే అంశం పై మాట్లాడగా ఈ టాక్ ను 2019లో అమెరికా టెడ్ ప్రధాన కార్యాలయం 191 దేశాలలో ప్రచురించింది. ఈ టాక్ కు ప్రపంచ నలు మూలల నుండి మన్ననలు అందాయన్నారు.అమెరికాలో ప్రారంబింపబడిన టెడ్ ఎడ్ టాక్స్ పది సంవత్సరాలు పూర్తిచేసుకున్న అట్లాంటాలో నిర్వహింపబడే టెడ్ నెక్స్ట్ సమావేశంలో అతిథులుగా పాల్గొనేందుకు దరఖాస్తులు ఆహ్వానింపబడ్డాయి. నుండి వేలాది దరఖాస్తులు నుంచి మొదటి అంచెలోనే పారమిత టెడ్-క్లబ్ ఎడ్యుకేటర్ కె.హన్మంతరావు వర్షిణి, మధుమోహన్, శ్రీవల్లి లను నామినేట్ చేయగా రెండవ అంచెలో ముగ్గురు విద్యార్థులు ఎంపికవగా మూడవ, చివరి అంచెలో ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికైన అతికొద్ది మంది విద్యార్థులలో వర్షిణి కన్నం ఎంపికై టెడ్-నెక్స్ట్ కార్యక్రమానికి అతిథి గా ఆహ్వానింపబడిందని వర్షిణి ఈ సమావేశంలో భారత ప్రతినిధి గా వ్యవహరిస్తారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ... ప్రపంచ అత్యుత్తమ కార్యక్రమానికి భారత దేశం తరపున కరీంనగర్ విద్యార్థిని ప్రాతినిధ్యం వహించడం కరీంనగర్ జిల్లా కు , తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వించదగిన విషయమని తెలిపారు. అడిషనల్ కలెక్టర్స్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ , పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్ర సాదరావు, డైరెక్టర్స్ వినోద్ రావు, హన్మంతరావు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పుట్టిన రోజు వేడుకకు హాజరైన ప్రణవ్ బాబు



**వీణవంక(జనంసాక్షి):**మండలంలోని కిష్టంపేట గ్రామం లో స్వర్ణలత గార్డెన్స్ లో కోర్కల్ గ్రామానికి చెందిన కర్ర విశ్వనాథ్ రెడ్డి కుమారుని మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు హాజరై పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్.నల్ల కొండల్ రెడ్డి.కొమ్మిడి రాకేష్ రెడ్డి.మేకల ఎల్లారెడ్డి.మ్యక వీరయ్య.కర్ర కుమార్ రెడ్డి.కర్ర తిరుపతి రెడ్డి.దామోదర్ రెడ్డి.కామిడి శ్రీపతి రెడ్డి పత్తి సమ్మి రెడ్డి.ఉపేందర్ రెడ్డి. మోహన్ రెడ్డి.తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు

# సింగరేణిని ఆర్థికంగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర

**కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించని యాజమాన్యం: టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థను ఆర్థికంగా నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..కార్మికులకు ఎటువంటి సౌకార్యాలు కల్పించని యాజమాన్యం అని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రక్తాన్ని చెమటగా మార్చి కష్టంచి పనిచేసే సింగరేణి కార్మికులకు ఎటువంటి సౌకార్యాలు కల్పించే ప్రయత్నం సింగరేణి యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం చేయడంలేదన్నారు. సివిల్స్‌కు సమాయత్తం అయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 400 మందికి లక్ష చొప్పున సహాయం అందించే చర్యను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరే కిస్తున్న దన్నారు.తమ విలువైన ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ అభివృద్ధిలో భాగమవుతున్న సింగరేణి కార్మికుల పిల్లల విద్యా అభ్యున్నతికి ఎటువంటి తోడ్పాటు అందించని సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత పథకాలకు డబ్బులు కేటాయించడం దుర్మార్గపూరితమైన చర్యగా భావిస్తున్నామన్నారు. సింగరేణి విద్యా సంస్థలను కాపాడే చర్యలకు చరమగీతం పాడిన సింగరేణి సంస్థ..విద్యా సంస్థలను మూసివేసి సింగరేణి కార్మికుల అభ్యున్నతికి అడ్డుకట్ట వేసి సామాజిక భాధ్యతను విస్మ రించి కార్మికులను ఆర్థిక వెనుకబాటుకు గురిచేయడం విడ్డురంగా ఉందన్నారు.సింగరేణితో సంబంధం లేని,ఈ ప్రాంత కష్టనష్టాలతో సంబంధం లేని వారికి ఆర్థిక తోడ్పాటు అందించే చర్య సింగరేణిని ఆర్థికంగా నష్టానికి గురిచేస్తుందన్నారు. సింగరేణి నిధులతో మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తే గగ్గోలు పెట్టి నానా యాగి చేసిన శక్తులు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై తమ వైఖరి స్పష్టం చేయాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో తమ పిల్లలను చదివిస్తు లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్న సింగరేణి కార్మికులకు విద్యాపరంగా తోడ్పాటు ఇవ్వకుండా సింగరేణి కార్మికుల పిల్లల పట్ల శీతకన్ను వేసిన యాజమాన్యానికి ఒకే లక్ష్యం-ఒకే కుటుంబం అని చెప్పే నైతిక అర్హత లేదన్నారు.కార్మికుల పిల్లలు ఉన్నత చదువు చదివేందుకు విస్తృతంగా కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని, సీబీఎస్‌సీఈ సిలబస్ విద్యా బోధనాలు అందించాలని, కార్మికులు అనేక ఏళ్ళుగా డిమాండ్ చేస్తున్నా ఎన్నడూ ఆ వైపుగా చర్యలు చేపట్టని యాజమాన్యం సంస్థతో ఎటువంటి సంబందం లేని వారికి దాదాపు 4 కోట్లు ఇవ్వడం సరైన పద్దతి కాదన్నారు.సింగరేణి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులు, ఇంజనీరింగ్ కళాశాల, కార్పొరేట్ స్థాయి ఇంటర్మీడియట్, డిగ్రీ బాలుర కళాశాలలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు.విలేకరుల సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, పింగిలి సంపత్‌రెడ్డి, చల్లా రవిందర్‌రెడ్డి, దూట శేషగిరి, పల్లె సురేందర్, శ్రీకాంత్‌రావు, ఐలయ్య, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# అనాధ ఆడబిడ్డల గూడు చెదిరింది

**భారీ వర్షాలకు కూలిన అనాధ ఆడబిడ్డల ఇల్లు • ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం**

**చిన్నప్పుడే అనారోగ్యంతో తల్లిదండ్రుల మృతి • నేడు నిలువ నీడ కరువై రోడ్డున పడ్డా అక్క చెల్లెలు**

**మానవతావాదులు, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

**మంథని, (జనంసాక్షి) :** చిన్నతనంలోనే అనారోగ్యంతో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన ఆడబి డ్డలకు (అక్కచెల్లెలు) నేడు నిలువ నీడ కరువైంది. వాయుగుండం ప్రభావంతో కు రుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు పూర్తిగా పోయి అనాధ ఆడబిడ్డలు గూడు లేని పక్షు లుగా మారిపోయిన ఘటన పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలో చోటు చేసుకుంది. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కుంట సమ్మక్క, సందీప లకు చెందిన ఇల్లు పూర్తిగా కూలిపోయింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇంటి పైకప్పు నుండి నీళ్ళు కారణంతో రాత్రివేళ పక్కన ఉన్న వారి ఇంట్లో పడుకున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి పైకప్పు తో పాటు గోడలు కూలిపోయాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాప్రాయం తప్పిందని వాపోయారు. ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు, సామాన్లు తడిచి సుమారు 50 వేల వరకు నష్టపోయామని వారు తెలిపారు. తమ చిన్నప్పుడే అమ్మానాన్నను కోల్పోయి తాము ఇద్దరం ఆడ పిల్లలము ఒంటరిగా జీవిస్తు న్నామని, కూలి పని చేసుకుని పొట్ట నింపుకుంటున్నామని, ఇప్పుడు ఇల్లు కూలిపో వడంతో కట్టుబట్టలతో మిగిలిపోయామని క న్నీటి పర్యాంతమయ్యారు. ఏ దిక్కు లేని త మను ప్రభుత్వం,మానవతవాదులు స్పం దించి ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు.

## సింగరేణి కాలనీల్లో క్వార్టర్లు తనిఖీ చేసిన జీఎం

**గోదావరిఖని, జనంసాక్షి :**నగర అభివృద్ధి పనులలో భాగంగా రామగుండం ఏరియా-1లోని కొన్ని క్వార్టర్లు పోతున్న దృష్ట్యా అట్టి క్వార్టర్లను యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధవహించి 63 క్వార్టర్‌లను కౌన్సెలింగ్ నిర్వహించటానికి సిద్ధం చేశామన్నారు.ఇందుకు సంబంధించి క్వార్టర్‌ల లో చేపట్టిన మరమత్తులు, ఏర్పాట్లను అర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ కాలనీలలోని పలు క్వార్టర్‌లను స్వయంగా.. క్వార్టర్ అలాట్మెంట్ కమిటీ బృందంతో కలిసి తనిఖీ చేశారు.ఉద్యోగులు క్వార్టర్‌లను కౌన్సెలింగ్ ద్వారా ఎంచుకున్న అనంతరం వారికి కేటాయించిన క్వార్టర్‌లకు తుదిమెరుగులను పూర్తి స్థాయిలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని జీఎం తెలిపారు.మంగళవారం సాయంత్రం.4:30 గంటలకు అర్.సి.ఓ.ఏ క్లబ్‌లో స్పెషల్ క్వార్టర్ కౌన్సెలింగ్‌కు తప్పని సరిగా హాజరుకావాలని జీఎం సూచిం చారు. జీఎం వెంట ఏజీఎం (పర్సనల్) సి.హెచ్. లక్ష్మి నారాయణ, సర్వే అధికారి ప్రభాకర్, డీజీఎం (వర్క్‌షాప్) జితేందర్‌సింగ్, సివిల్ డి.వై.ఎస్. సి.వరప్రసాద్,ఎస్టేట్ అధికారి సాం బశివరావు , ఏరియా సెక్యురిటి అధికారి వీరా రెడ్డి, దుర్గప్రసాద్ తదితరులు ఉన్నారు.



# మహోద్యమంలా వనమహోత్సవం

- ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసాం
- ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం అటవి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక,అనుపురం,రుద్రావరం గ్రామంల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం మహా ఉద్యమంల సాగాలని,ప్రతి పౌరుడు ఒక మొక్క నాటి ఆకుపచ్చ తెలంగాణ ఆవిష్కరణలో తన వంతు పాత్ర పోషించాలన్నారు.మనం చెట్ల యొక్క ప్రాముఖ్యతను పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నమని,ఇప్పుడు ఉన్నా పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు.చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన గాలి లభిస్తుందని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలన్నారచెట్లను నాటుకొని రాబోవు తరానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాల్సిన అవసరం మనపైన ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి పనులు చేపడుతున్నమని,ఇప్పటికే ఆరు గ్యారంటీలో ఐదు గ్యారంటీలను అమలు చేశామనిగతంలో వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు యూపీఐ చైర్ పర్సన్ గా సోనియాగాంధీ ఉన్నప్పుడు వన్ టైమ్ సెటిల్మెంట్ అయ్యాయని,ఆనాడు ధనిక రాష్టంగా ఉన్నకాని కేసీఆర్ గత పది సంవత్సరాల్లో పావల పావలా ఇస్తే అది రైతు మిత్తికి పోయింది తప్ప అసలు మాఫీ కాలేదన్నారు.ఏడు లక్షల కోట్లు అప్పుగా ఉన్న ఇచ్చిన మాట కట్టుబడి రైతులకు రుణమాఫీ చేస్తున్నమన్నారు.రైతుభరోసానుకూడా ఇస్తమని.2000 పెన్షన్ 4000 చేస్తమని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పకుండానెరవేరుస్తమన్నారు.కేటీఆర్ ఎక్కడో మాట్లాడుతూ ఊరించి ఊరించి రుణమాఫీ చేస్తున్నారని,మీరు గత పది సంవత్సరాలుగా ఊరించి ఊరించి పావల పావలా చేస్తే మేము వన్ టైం సెటిల్మెంట్ కింద రుణమాఫీ చేశమన్నారు.లక్ష లక్ష అని రెండుసార్లు ఇచ్చింది కేవలం 21 వేల కోట్లు 12 లక్షల మంది రైతులకు ఎనిమిది వేల కోట్ల రుణాలు ఎగ్గొట్టారన్నారు.ఇది అధికారికంగా లెక్కల్లో ఉందన్నారు.నేడు 31 వేల కోట్లతో 30 లక్షల పై చీల కుటుంబాలకు రుణమాఫీ చేస్తున్నమ న్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని అభినందించాల్సింది పోయి సన్నాయి నొక్కులు నొక్కుతున్న వారిని ప్రజలు తప్పకుండా రానున్న రోజుల్లో బుద్ధి చెప్తారన్నారు.

**ముంపు గ్రామాల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం**

గతంలో ముంపు గ్రామాల సమస్యల కోసం అనేక పోరాటాలు చేసమని, మీా సేవకుడిగా ఉంటూ మీాకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తమని,రాబోవు రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే పరమవదిగా పనిచేస్తమన్నారు. అర్బన్ మండలంలోని నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీఆర్ శ్రీజేశ్ వీడ్కోలు

## హాకీ జట్టు గోల్‌కీపర్, మాజీ కెప్టెన్ సంచలన నిర్ణయం



భారత పురుషుల హాకీ జట్టు గోల్‌కీపర్, మాజీ కెప్టెన్ పీఆర్ శ్రీజేశ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అప్‌కమింగ్ పారిస్ ఒలింపిక్స్ 2024 తర్వాత అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఇప్పటికే మూడు సార్లు ఒలింపిక్స్ బరిలో నిలిచిన శ్రీజేశ్.. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన చేసి కెరీర్‌కు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నాడు. 'పారిస్ ఒలింపిక్స్‌తో నా కెరీర్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యా. ఒలింపిక్స్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. నా కెరీర్‌కు అండగా నిలిచిన నా కుటుంబ సభ్యులు, సహచరులు, కోచ్‌లు, భారత హాకీ జట్టు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు. నాపై విశ్వాసం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు. నా సహచర ఆటగాళ్లు బాధ, సంతోష సమయాల్లో పక్కనే ఉన్నారు. మేమందరం పారిస్ ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. కచ్చితంగా మా పతకం రంగును మార్చాలనే లక్ష్యంతో ఉన్నాం.'అని పీఆర్ శ్రీజేశ్ పేర్కొన్నాడు. 2010 హాకీ ప్రపంచకప్‌తో కెరీర్ ప్రారంభించిన 36 ఏళ్ల శ్రీజేశ్.. ఇప్పటి వరకు 328 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి భారత్ సాధించిన ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో భాగమయ్యాడు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ టీమ్ బ్రాంజ్ మెడల్ గెలిచిన విషయం తెలిసిందే. ఈ కాంస్య పతకం గెలవడంలో శ్రీజేశ్ కీలక పాత్ర పోషించాడు. గోల్ పోస్ట్‌కు హీరోలా అడ్డుగా నిలిచి అనేక గోల్స్ ఆపాడు. జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు పారిస్ ఒలింపిక్స్ జరగనుండగా.. భారత్ హాకీ టీమ్ తొలి మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో జూలై 27న ఆడనుంది. అర్జెంటీనాతో జూలై 29న, బెల్జియంతో ఆగస్ట్ 1న, ఆస్ట్రేలియాతో ఆగస్ట్ 2న తలపడనుంది.

# 'లారా మాకు క్షమాపణలు చెప్పు'

వెస్టిండీస్ మాజీ క్రికెటర్ల మధ్య అగ్గి రాజుకుంది. ఆ దేశ దిగ్గజం బ్రియాన్ లారాపై మాజీ కెప్టెన్లు మండిపడుతున్నారు. లారా తన తాజా పుస్తకంలో తమపై బురదజల్లాడని, అన్నీ అవాస్తవాలే రాశాడని కరీబియన్ లెజెండ్ వివ్ రిచర్డ్స్, మాజీ సారథి కార్ల్ హూపర్‌లు ఆక్రోశం వ్యక్తం చేశారు. తమ పేరును చెడగొట్టే ప్రయత్నం చేసినందుకు లారా క్షమాపణలు చెప్పాలని రిచర్డ్స్, హూపర్‌లు డిమాండ్ చేశారు. తన పుస్తక ప్రచారం కోసం మమ్మల్ని బద్నామ్ చేశాడని లారా దుయ్యబట్టారు. వెస్టిండీస్ క్రికెట్‌లో లారా రాసిక కొత్త పుస్తకం పెద్ద అలజడి సృష్టించింది. మాజీల మధ్య వివాదానికి కేంద్ర బిందువు అయింది.



**అసలేం జరిగిందంటే..**

విండీస్ మాజీ సారథి అయిన లారా ఈ మధ్యే 'లారా ఇంగ్లండ్ క్రానికల్స్' అనే పుస్తకం విడుదల చేశాడు. ఆ బుక్‌లో అప్పటి కెప్టెన్ రిచర్డ్స్ గురించి అతడు పలు సంచలన విషయాలు వెల్లడించాడు. 'డ్రెస్సింగ్ రూమ్‌లో రిచర్డ్స్ ప్రవర్తన భయం గొలిపేలా ఉండేది. అంతేకాదు విండీస్‌ను మెరుగైన జట్టుగా మార్చేందుకు ఆయన అనుక్షణం తాపత్రయపడేవాడు. ఆ క్రమంలోనే అతడు నన్ను వారానికి మూడుసార్లు ఏడిపించేవాడు. కానీ, హూపర్‌ను వారంలో ఒక్కసారి కన్నీళ్లు పెట్టుకునేలా చేసేవాడు. రిచర్డ్స్ మాటలు చాలా పరుషంగా ఉండేవి. ఒకవేళ వాటిని వ్యక్తిగతంగా తీసుకుంటే ఎంతో నష్టపోయేవాళ్లం. అయితే.. నేను ఏమీ భయపడలేదు. రిచర్డ్స్ తీరును నేను స్వాగతించేవాడిని. నేను అతడి భుజాల వరకే ఉండేవాడిని. అందుకని మానసికంగా ధృడంగా ఉండేందుకు ప్రయత్నించేవాడిని. కొన్నిసార్లు రిచర్డ్స్ బారి నుంచి నన్ను హూపర్ కాపాడేవాడు' అని లారా కొన్ని పేరాల్లో వివరించాడు. అయితే.. లారా తన బుక్‌లో తమ గురించి చెప్పిన విషయాల్ని రిచర్డ్స్, హూపర్‌లు కొట్టిపారేశారు. అవన్నీ కట్టు కథలేనని లారా తమకు క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని ఇద్దరూ మీడియాకు తెలిపారు. 'హూపర్‌ను వారానికి ఒకసారి రిచర్డ్స్ ఏడిపించేవాడనేది పూర్తిగా అబద్ధం. అందుకు ఎలాంటి ఆధారం లేదు. ఈ రాతలు విండీస్ లెజెండ్ రిచర్డ్స్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. హూపర్‌కు రిచర్డ్స్ తొలి కెప్టెన్. అందుకని హూపర్‌ను ఆయన నిత్యం ప్రోత్సహించేవాడు. ఇద్దరూ తమ 40 ఏండ్ల అనుబంధంలో పరస్పరం గౌరవించుకున్నారు' అని ఓ మీడియా కథనం వెల్లడించింది.


# హార్దిక్‌కు ఫిట్‌నెస్ సమస్య

టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత ఈ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ గుడ్‌బై చెప్పడంతో శ్రీలంక పర్యటన నుంచి భారత్ కొత్త సారథిని నియమించింది. వాస్తవానికి పొట్టి ఫార్మాట్ కెప్టెన్సీ రేసులో హార్దిక్ పాండ్యా ఉన్నప్పటికీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ బీసీసీఐ.. స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు ఆ బాధ్యతలు అప్పగించడం సంచలనం కలిగించింది. అయితే అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో తాజాగా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. శ్రీలంక పర్యటనకు వెళ్లబోయే ముందు కొత్త కోచ్ గౌతం గంభీర్‌తో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో అగార్కర్ మాట్లాడాడు. అగార్కర్ స్పందిస్తూ.. 'టీ20ల లో రోహిత్ వారసుడిగా సూర్య అర్హుడు. జట్టు డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాకే మేం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ ఫార్మాట్‌లో అతడు అత్యుత్తమ బ్యాటర్‌గా ఉన్నాడు. అన్నింటికంటే ముఖ్యం ఈ ఫార్మాట్‌లో కెప్టెన్ అనే వ్యక్తి అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో విధంగా ఉండాలి. ఆ నేపథ్యంలో సూర్య అర్హుడు అని మేం భావిస్తున్నాం. అతడు ఏమేరకు సక్సెస్ అయితాడనేది కాలమే నిర్ణయిస్తుంది' అని చెప్పాడు.



# పంత్ రికార్డ్ బద్దలు కొట్టిన రిచా ఘోష్!

టీమిండియా మహిళా బ్యాటర్, వికెట్ కీపర్ రిచా ఘోష్ చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ నమోదు చేసిన వికెట్ కీపర్‌గా రికార్డ్ నమోదు చేసింది. మహిళల ఆసియా కప్ 2024లో భాగంగా ఆదివారం యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో ఫిఫ్టీ చేయడంతో రిచా ఈ ఘనత అందుకుంది. యూఏఈపై రిచా 29 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్‌తో 64 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. రిచా ఘోష్ 20 ఏళ్ల 297 రోజుల వయసులో అంతర్జాతీయ టీ20 హాఫ్ సెంచరీ నమోదు చేసింది. దాంతో టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డును బద్దలు కొట్టింది. పంత్ 21 ఏళ్ల 206 రోజుల వయసులో టీ20 హాఫ్ సెంచరీ సాధించాడు. 2019లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో పంత్ ఈ ఘనతను అందుకున్నాడు. అంతేకాదు మహిళల ఆసియా కప్ చరిత్రలో హాఫ్ సెంచరీ సాధించిన తొలి వికెట్ కీపగా రికార్డుల్లో నిలిచింది. రిచా ఇప్పటివరకు 2 టెస్టులు, 23 వన్డేలు, 52 టీ20లు భారత్ తరఫున ఆడింది. టీ20ల్లో ఇదే మొదటి ఫిఫ్టీ కావడం విశేషం. రిచా ఘోష్ విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత్ భారీ స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్స్ కోల్పోయి 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. రిచా సహా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66) హాఫ్ సెంచరీ చేసింది. టీ20 క్రికెట్‌లో భారత మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్. ఛేదనలో యూఏఈ 7 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసి 78 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. కవిషా (40 నాటౌట్) టాప్ స్కోరర్.



# కోహ్లీతో రిలేషన్ టీఆర్పీల కోసం కాదు

ముంబై: టీమిండియా బ్యాటర్ విరాట్ కోహ్లీతో నెలకొన్న వివాదాలపై భారత చీఫ్ కోచ్ గౌతం గంభీర్ పెదవి విప్పారు. కోహ్లీతో ఉన్న రిలేషన్ ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండేదే అని, అది టీఆర్పీల కోసం కాదు అని గంభీర్ అన్నారు. టీమిండియా శ్రీలంక టూర్‌కు వెళ్తున్న నేపథ్యంలో ఇవాళ ముంబైలో చీఫ్ కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియాతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో కోహ్లీ గురించి అడిగిన ప్రశ్నకు గంభీర్ బదులిచ్చారు. టెలివిజన్ రేటింగ్స్ గురించి ఏదైనా అనడం బాగానే ఉంటుందని, కానీ కోహ్లీతో తనకు ఎటువంటి విభేదం లేదని, ఇద్దరు పరిణితి చెందిన వ్యక్తుల మధ్య ఉండే రిలేషనే తమ మధ్య ఉన్నట్లు గంభీర్ వెల్లడించాడు. ఈ విషయాన్ని ఎన్నో సార్లు చెప్పినట్లు తెలిపాడు. స్వంత జట్టు . స్వంత జెర్సీ కోసం పోరాడం హక్కు ప్రతి ప్లేయర్‌కు ఉంటుందని, విజయం సాధించి డ్రెస్సింగ్ రూమ్‌లో అడుగుపెట్టాలని ఆలోచన ఉంటుందన్నారు. కానీ 140 కోట్ల మంది భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, దేశాన్ని గర్వంగా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నామని, అలాంటప్పుడు ఒకే రకంగా ఉంటామన్నారు. ఫీల్డ్‌లో కోహ్లీతో మంచి రిలేషన్ ఉందని, అదే రిలేషన్ కొనసాగుతుందన్నాడు. కోహ్లీ ఓ ప్రొఫెషనల్ అని, వరల్డ్‌క్లాస్ అథ్లెట్ అని, ప్లేయర్‌గా అతన్ని అత్యంత గౌరవిస్తానని, ఆ మర్యాదనే కొనసాగిస్తానని, కలిసి జట్టు కోసం పనిచేయనున్నట్లు గంభీర్ తెలిపాడు.



# రూసో మెరుపు సెంచరీ

## జాఫ్నా కింగ్స్ ఖాతాలో నాలుగో టైటిల్

లంక ప్రీమియర్ లీగ్‌లో జాఫ్నా కింగ్స్ రికార్డు సృష్టించింది. టోర్నీ ఆసాంతం అదరగొట్టిన జాఫ్నా జట్టు నాలుగోసారి విజేతగా నిలిచింది. ఆదివారం గాలే మార్వెల్స్‌తో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది. భారీ ఛేదనలో జాఫ్నా చిచ్చరపిడుగు రిలే రూసో (106 నాటౌట్) మెరపు సెంచరీతో కదం తొక్కాడు. అతడికి కుశాల్ మెండిస్ (72 నాటౌట్) తోడవ్వడంతో జాఫ్నా కింగ్స్ మరోసారి చాంపియన్ అయింది. ఇప్పటికే మూడు టైటిళ్లు గెలిచిన ఆ జట్టు చరిత అసలంక కెప్టెన్సీలో తొలి ట్రోఫీని ముద్దాడింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో ఆదివారం పరుగుల విందు అభిమానులను అలరించింది. జాఫ్నా కింగ్స్, గాలే మార్వెల్స్ ఆటగాళ్ల బౌండరీల జడివానలో ప్రేక్షకులు తడిసిముద్దయ్యారు. అయితే.. భారీ ఛేదనలో వార్ వన్‌సైడ్ చేస్తూ జాఫ్నా కింగ్స్ టైటిల్‌ను తన్నుకుపోయింది.

**రాజపక్సే మెరుపులతో..**

తొలుత ఆడిన గాలే మార్వెల్స్ భారీ స్కోర్ కొట్టింది. భానుక రాజపక్సే(82) అర్ధ శతకంతో చెలరేగగా.. టిమ్ సీఫర్ట్ (47) సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో, నిర్ణీత ఓవర్లలో గాలే జట్టు 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన జాఫ్నా కింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెన్ ప్రథుమ్ నిస్సంక(0) వికెట్ కోల్పోయింది. అయినా జాఫ్నా ఆటగాళ్లు ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదు. ఓపెనర్ కుశాల్ మెండిస్(72 నాటౌట్) అండగా రిలీ రూసో(106 నాటౌట్, 53 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లు) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. గాలె మార్వెల్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ బౌండరీల వర్షం కురిపించాడు. సెంచరీతో గాలే విజయావకాశాల్ని దెబ్బతీశాడు. దాంతో, 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేధించింది. జాఫ్నా కింగ్స్ జట్టుకు ఇది నాలుగో టైటల్ కావడం విశేషం. విధ్వంసక బ్యాటింగ్‌తో జట్టును గెలిపించిన రవుసో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.

# ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామీణ ప్రజలు కష్టాలపాలు

- నెలకొన్న సమస్యల పట్టించుకునే నాధుడే కరువు
- పరిష్కారం కోసం ప్రభుత్వము తక్షణం స్పందించి పరిష్కరించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, దయ్యాల నరసింహ



**భువనగిరి ప్రతినిధి జూలై 22 (జనం సాక్షి) :**

ప్రత్యేక అధికారుల పాలనలలో గ్రామ పంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతూ, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. హన్మాపురం పెంచికల్ పహాడ్, బస్వాపురం గ్రామాలలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులకు, ప్రత్యేక అధికారులకు మెమోరాండాలు సమర్పించినట్లు తెలిపారు. గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గ్రామాలలో రోజురోజుకు మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని కోరారు. పెంచికల్ పహాడ్ గ్రామంలో మంచినీళ్ల ఫిల్టర్ రిపేరుకు వచ్చి వారం కావస్తున్నా నేటికీ దానిని బాగు చేయించే పరిస్థితి లేదని దాంతో మంచినీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హనుమాపురం గ్రామంలో లింక్ రోడ్ల సమస్య చాలా పెద్ద ఎత్తున ఉన్నదని అనంతరం, తాజ్‌పూర్, కుర్మగూడెం, అనంతరం బస్వాపురం వరకు లింకు రోడ్ల సమస్యలను పరిష్కారం చేయాలి, అక్కడక్కడ దెబ్బతిన్న బీటీ రోడ్లను తక్షణం బాగు చేయాలని తెలిపారు. బస్వాపురం నుంచి యాదగిరిగుట్ట వరకు లింకు రోడ్డు కూడా తక్షణమే ఏర్పాటు చేయాలని, బస్వాపురం ఉసిల్లవాగుపై బ్రిడ్జిని తక్షణమే నిర్మాణం చేయాలని, భువనగిరి నుండి కృష్ణాపురం పెంచికల్పాడు మీదుగా వెళ్లే ప్రయాణికులకు భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరినారు. ప్రభుత్వము ఎన్నికల ముందు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని, అర్హత కలిగి రేషన్ కార్డు లేని పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని, అన్ని రకాల పెన్షన్స్ కూడా తక్షణం ఇవ్వాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని గ్రామాలలో తరచుగా గడ్డి మందు, దోమల నివారణ మందు పిచికారి చేయాలని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయిలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య, రాసాల వెంకటేష్, హనుమాపురం సిపిఎం శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, బసవపురం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, పెంచికల్ పహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోచయ్య, నాయకులు ప్రజలు బండి శ్రీను, తెల్జీరి మాణిక్యం, కుసుమ మధు, బాల్ద మల్లయ్య, ఉడుత విష్ణు, మచ్చ భాస్కర్, సిల్వేరు జెమ్మయ్య, చిన్నం బాలరాజు, గోపి స్వామి, సిలువేరు జమదగ్ని, చిన్నం సబితా, గోపె సంధ్య, చాట్ల భారతమ్మ, సిలువేరు సత్యలక్ష్మి, నల్ల నవీన్, చిందం నరసింహ, నరాల కృష్ణ, రాసాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ పీ బెన్ షాలేమ్



**భువనగిరి బ్యూరో జూలై 22 (జనం సాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 59 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో 49 రెవిన్యూ శాఖ, జిల్లా పంచాయితీ శాఖ 2, సాంఘిక సంక్షేమ శాఖ 2, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్యా, మున్సిపాలిటీ, రవాణా, ఖనిభూగర్భ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జయశ్రీ, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్ధసింహ్మారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# కుక్కలు బెడదపై చర్యలు తీసుకోండి

## పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి : నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, జూలై 22 (జనం సాక్షి) :**

ఖమ్మం నగరంలో కుక్కల బెడద నుంచి నగర ప్రజలను విముక్తి చేయాలని, వివిధ డివిజన్ ల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్యంపై కమిషనర్ దృష్టి సారించాలి అని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు ఫలితంగా నగరంలో దాదాపు ప్రతి రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి అని, వాటిలో నీరు చేరి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన వెంటనే నిధులు కేటాయించి గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. వివిధ డివిజన్ ల్లో కాల్వలు పూడిక కూడా తీయడం లేదు అని, వర్షాలు రావడంతో దోమలు పెరిగి డెంగీ వ్యాధులు వస్తున్నాయి అని తెలిపారు. వెంటనే పారుశుద్య నిర్వహణపై కమిషనర్ తగిన దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. మరోవైపు నగరంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది అని రోడ్ పై వెళుతున్న పౌరులపై దాడికి ప్రయత్నం చేస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు ఇస్తామని, సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలను సమీకరించి కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు డి తిరుపతి రావు, ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు బండారు యాకయ్య, మీరా సాహిబ్, భుక్యా శ్రీనివాసరావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

## వికలాంగులకు క్షమాపణ చెప్పాలి : తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగాల్లో వికలాంగుల కోటాపై స్మితా సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. ప్రతిభా అనేది ఎవరి సొత్తుకాదు. వైకల్యాలు, శక్తి సామర్థ్యాలు మేధోశక్తిపై ప్రభావం చూపవు. ఓ ఐఏఎస్ అధికారి వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తన స్థాయిని దిగజారుస్తోంది. బ్రెయిలీ లిపిని అందిన లూయిస్ బ్రెయిలీ మొదలుకుని, అనేక మంది సివిల్ సర్వెంట్లు, రాజకీయవేత్తలు, డాక్టర్లు వారి వారి రంగాల్లో తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్నతస్థాయి సేవలందిస్తున్న వాస్తవం మనకళ్ళముందు ఉందన్నారు. వికలాంగుల మనోభావాలను దెబ్బతినేలా చేసిన ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

## ఆర్ఆర్ఆర్, నల్గొండ బైపాస్

# నిర్మాణ పనులను వేగవంతం చేయండి

- ఎస్ఆఫ్‌సీ (స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ) మీటింగ్ ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలువాలి
- 16 రాష్ట్ర రహదారులను.. జాతీయ రహదారులుగా మార్చే ప్రతిపాదనలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి
- నల్గొండ బైపాస్ నిర్మాణంపై వారంలో ఎస్ఎఫ్‌సీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- ఢిల్లీలో జాతీయ రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వినతి

**భువనగిరి ప్రతినిధి జూలై 22 (జనం సాక్షి) :**

రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఆర్ఆర్ఆర్(రీజినల్ రింగ్ రోడ్డు) పనులను వేగవంతం చేయడంతోపాటు, నల్గొండ బైపాస్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని జాతీయ రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల (మోర్త్) శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం ఢిల్లీలోని మోర్త్ కార్యాలయంలో అనురాగ్ జైన్ ను కలిసిన మంత్రి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వివిధ రోడ్ల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించారు.

ముఖ్యంగా ఆర్ఆర్ఆర్ భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిన తరుణంలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభించేందుకు కావల్సిన అనుమతులను మంజూరీ చేయాలని మంత్రి అభ్యర్థించారు. అంతేకాదు నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు ఎస్ఆఫ్‌సీ (స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ) మీటింగ్ ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలవాలని కోరిన మంత్రి.. నల్గొండ టౌన్ పరిధిలోని ఎన్ హెచ్ 565పై వివిధ పాఠశాలల్లో చదివే పిల్లలు ఎఫ్ఓబీ లేకపోవడంతో ప్రమాదాలబారిన పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. సెక్రెటరీ అనురాగ్ జైన్ దృష్టికి తీసుకువచ్చారు.



ఇదే విషయంపై పాఠశాల విద్యార్థులు ప్రధానమంత్రి కార్యాలయానికి సైతం విజ్ఞప్తులు చేశారని.. పీఎంఓ సైతం పరిస్థితిని చక్కదిద్దాలని కోరిందని.. దాన్లో భాగంగా రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రూ. 9 కోట్లతో ఎఫ్ఓబీని ఏర్పాటు చేసేందుకు అంచనాలను రూపొందించిందని వివరించారు. ఎస్ఎఫ్‌సీ సమావేశం నిర్వహించి టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తే.. ఈ పను లన్నీ పూర్తవుతాయని ఆయన కార్యదర్శి అనురాగ్ జైన్ దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన అనురాగ్ జైన్ వారం రోజుల్లో ఎస్ఎఫ్ సీ ప్రక్రియను ప్రారంభిస్తామని హామి ఇచ్చారని మంత్రి తెలిపారు. అంతేకాదు.. రాష్ట్రంలో ఉన్న 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందనవ్యక్తం అయినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందనతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# వైభవంగా మహంకాళి బోనాలు

- భవిష్యవాణి వినిపించిన మాతంగి
- విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి



హైదరాబాద్, జూలై22 (జనంసాక్షి) : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి సిఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించాలి. అలాగే సిఎస్ శాంతికుమారి బోనం సమర్పించారు. ఇకపోతే సోమవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు. బోనం, వడి బియ్యం, చీర సారెలతో అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. బోనాల సందర్భంగా రంగం భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. రెండోరోజు సోవారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. వడి బియ్యం, చీర సారెలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపిం చారు. 'నాకు సంతో షంగా ఉంది. నాకు కావాల్సిన పూజలన్నీ అంది స్తున్నారు. బాలికలు, యువతులు, మహిళలు ఇలా ఎవరు బోనం సమర్పించినా స్వీకరిస్తా. పంటలు బాగా పండుతాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కోరినన్ని వర్షాలు కురుస్తున్నాయి. నన్ను చూడాలంటే 48 గంటలు కష్టం అంటున్నారు. ఆమాత్రం కష్టపడలేరా?. ఏమి తెచ్చినా ఆనందంగా తీసుకుంటా. ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతా. ప్రజలను చల్లగా కాపాడుకుంటా. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా. నా రూపాన్ని పెట్టండి. నారూపాన్ని తప్పకుండా పెట్టించుకుంటా, నిలబెట్టుకుంటా. నా గ్రామ ప్రజలందరూ చల్లని సాగపడుతున్నారు.. అంటూ స్వర్ణలత భవిష్యవాణిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రవేశంలో నిర్మల చరిత్ర

- అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత
- మరోమారు ఎవ్వరికీ అందనంతగా రికార్డు

న్యూఢిల్లీ, జూలై22 (జనంసాక్షి) : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న మంగళవారం మరోమారు పార్లమెంట్‌లో 2024-25 బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతున్నారు. మోదీ 3.0 సర్కారులో ఆమె ప్రవేశపెడుతున్న మొదటి బడ్జెట్ కాగా, ఆమె మొత్తంగా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి, మహిళా మంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. గతంలో ఉన్న రికార్డునలు తిరగరాయబోతున్నారు. మొత్తంగా చూస్తే ఆమె ప్రవేశపెడుతున్న ఏడో కేంద్ర బడ్జెట్ ద్వారా తన పేరును చరిత్రలో లిఖించుకో బోతున్నారు. ఇప్పటికే నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఐదు పూర్తిస్థాయి బడ్జెట్ లు సమర్పించగా.. ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.. ఇప్పుడు ఆరోసారి పూర్తిస్థాయి బ్జడెట్ ను ప్రవేశబెట్టి.. మరో రికార్డును తిరగరా యనున్నారు. ఇంతకుముందు వరుసగా ఐదు కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టిన మొరార్జీ దేశాయ్, అరుణ్‌జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్‌సిన్హా, మన్మోహన్‌సింగ్‌ను ఆమె అధిగమించనున్నారు. 1959 నుంచి 1964 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్న మొరార్జీ దేశాయ్ ఐదుమార్లు పూర్తి బడ్జెట్లు, ఒక మధ్యంతర బడ్జెట్ ప్రవేశపె ట్టారు. మొత్తంగా మొరార్జీ దేశాయ్ అత్యధికసార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఇన్నాళ్లు అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మొరార్జీ దేశాయ్ పేరు మీదే ఉంది. దీన్ని ఎవ్వరూ బ్రేక్ చేయలేదు.. తాజా బడ్జెట్ తో నిర్మలా సీతారామన్ వరుసగా ఆరుసార్లు పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనతను సాధించబోతున్నారు.

# తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు హెచ్చరిక
- కలెక్టర్లు, ఎస్పీలతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



హైదరాబాద్, జూలై22 (జనంసాక్షి) : మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున్న అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. తెలంగాణలో వర్షాలు, వరదల ప్రభావంపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా.. పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు తెగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని చెప్పారు. జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, భద్రాద్రి.. ములుగు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించాలని అధికారులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాగల మూడు రోజులపాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సోమవారం బలహీనపడి తూర్పు మధ్యప్రదేశ్, పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృత మైంది. దీని అనుబంధ ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6కి.మీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఆగ్నేయం వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఇవాళ జైసల్మేర్, అజ్మీర్, గుణ, తూర్పు మధ్యప్రదేశ్ పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై అల్పపీడనం మీదుగా వెళ్తూ.. తూర్పు- మధ్య బంగాళాఖాతం వరకు సగటున సముద్రమట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. మరోవైపు తెలంగాణలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

# గౌడ కులస్తులకు అండగా ఉంటాం

- గౌడ కులస్తుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా ముందుకు..
- ఈత, తాటి వనాల అభివృద్ధికి కృషి చేస్తాం
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సభలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూలై22(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులస్తులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళికబద్ధంగా ముందుకు పోతామని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆరాధ్యుడు సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన సభలో జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో కల్లుగీత కార్మిక సహకార సంఘాలకు 5 ఎకరాల చొప్పున ఈతవనాలు పెంచడానికి భూములు అందించామన్నారు. ప్రస్తుతం అవకాశం ఉన్నచోట్ల ప్రభుత్వ భూములు అందుబాటులో ఉంటే వనాలను ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి తోడు సాగునీటి ప్రాజెక్టుల కాలువల ఇరువైపులా ఆనకట్టలపై చెరువులు కుంటల ఆనకట్టలు చుట్టుముట్టు ఈత తాటి వనాలలు ఖర్జూర చెట్లను పెంచడానికి కృషి చేస్తామన్నారు. హరితహారం కార్యక్రమంలో ఇప్పటికే ఈత చెట్లను నాటామన్నారు. భవిష్యత్తులో ఒక ప్రణాళికబద్ధంగా తక్కువ సమయంలో ఎక్కువ కల్లు అందించే మేలురకం చెట్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గీత కార్మికులు ఈ ఒక్క వృత్తినే కాకుండా ఇతర వృత్తులు వ్యాపారాలపై కూడా దృష్టి సారించాలన్నారు. గౌడ కులస్తుల పిల్లలను మంచిగా చదివించాలని ప్రభుత్వ ఉద్యోగాలే కావాలని చదివించడం కన్నా ఇతర రంగాలలో స్థిరపడే విధంగా ఉన్నత విద్యను తమ పిల్లలకు అందించేందుకు ముందుకు రావాలన్నారు. సాఫ్ట్ వేర్ రంగాలతో పాటు ఇతర రంగాలలో దేశ విదేశాలలో ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు. 70 ఏళ్లుగా నాలుగు లక్షల ఉద్యోగాలు ఉంటే ఒక్క హైదరాబాదులో సాఫ్ట్వేర్ రంగంలో ఐదు లక్షల ఉద్యోగాలు ప్రైవేట్ సెక్టార్లో చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గౌడ సమాజం తలెత్తుకొని జీవించే విధంగా ముందుకు రావాలన్నారు. గత ప్రభుత్వం మద్యం దుకాణాలను 15% గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని తమ ప్రభుత్వం సొసైటీలకు మద్యం దుకాణాలను అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒకరికి దుకాణం కేటాయిస్తే ఒక కుటుంబమే బాగుపడుతుందని సొసైటీ లకు దుకాణాలు అందిస్తే అందులోని సభ్యులంతా బాగుపడతారన్నారు. కల్లుగీత కార్మికులకు మోపెడ్ వాహనాలు, ఇతర సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉండి గౌడ కులస్తుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. మద్యం దుకాణాలలో గౌడ కులస్తులకు 15 శాతం దుకాణాల కేటాయింపు, కోటి 20 లక్షల ఈతా తాటి చెట్ల పెంపకం డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలను అందించడం జరిగిందన్నారు. తాను ఐదేళ్లు మంత్రిగా ఉండి గీత కార్మికుల వృత్తిపై చీమ వాల నీయలేదన్నారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ కలుగీత కార్మికులకు వాహనాలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సొసైటీలకు ఇచ్చిన ఐదు ఎకరాల భూమి పథకాన్ని కొనసాగించాలని కోరారు. ఒక గౌడ కులం బాగుపడితే ప్రత్యామ్నాయంగా ఎనిమిది కులాలు బాగుపడతాయని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికులకు సేఫ్టీ కిట్లను అందించడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీ మధుయాసి గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పెన్నిధి అన్నారు. తెలంగాణలో మొదటి అసెంబ్లీ సమావేశాలలోనే ఇందుకోసం తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల లో బీసీలకు ప్రాధాన్యం కల్పించాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు అన్నారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డిలు మాట్లాడుతూ సర్దార్ పాపన్న ఈ సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం సాగించారని అన్నారు.

# పెద్దవాగు నిర్వాసితులందరినీ ఆదుకుంటాం

- ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం
- ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులు ఇచ్చాం
- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్లు కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ, వ్యవసాయ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి
- పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 22 (జనంసాక్షి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన సంగతి తెలిసిందే...సోమవారం ఆ ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ను సందర్శించారు....ప్రాజెక్ట్ కు ఈ స్థాయిలో గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదార్చారు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అదుకుంటుందని ఎకరానికి 10 వేలు ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు.. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని హామి ఇచ్చారు..వరదలో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ.3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20,000వేలను ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లిస్తుందని స్పష్టం చేశారు... వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి అభయమిచ్చారు.

### అధికారులకు నోటీసులిచ్చాం

ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్యులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి పడిందని వివరించారు.. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదనీ, బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.

### భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశం

పెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ ను ఆదేశించారు. 41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడామని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి నిలువుటద్దంలా విశాఖ సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూలులో ఎన్నికల ప్రక్రియ



విశాఖపట్నం, జూలై 22 (జనంసాక్షి) : సాధారణ ఎన్నికలలో నోటాతో సహా నూటికి నూరు శాతం పోలింగ్ కై భారత ఎన్నికల కమిషనర్ నెలల తరబడి ఎంతగా పాటుపడుతున్నదో మనమందరం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో విశాఖపట్నం గాజువాక బీహెచ్ఈఎల్ ప్రాంతంలోని సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో రెండు రోజులు పాటు ప్రజాస్వామ్యానికి నిలువటద్దంలా విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగాయి. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ స్థానంతో పాటు పాఠశాల కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులు రహస్య పద్ధతిలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలతగా ఆరో తరగతి విద్యార్థిని చి. వేదుల కృత్తిక (నిమ్మరాజు) తన ఓటు వేసి పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది.మరుసటి రోజు స్ట్రాంగ్ రూములను తెరిచి ఓట్ల లెక్కింపు జరిపించారు. ఈ ఎన్నికల్లో అర్. తనుష్ (హెడ్ బాయ్) రేవతీ శేషాద్రి (హెడ్ గర్ల్)హరి కీరత్ సింగ్ (డిప్యూటీ హెడ్ బాయ్) కావ్యా (డిప్యూటీ హెడ్ గర్ల్)గా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా సీనియర్ జర్నలిస్టు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ గవర్నింగ్ మాజీ సభ్యులు నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ విజేతలతో పాటు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంలో స్కూలు ప్రిన్సిపల్ జి భారతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మరో ప్రపంచం చూసేందుకు ఏ విధంగా ముందడుగు వేయాలో విద్యార్థి దశలోనే శిక్షణ ఇస్తున్నామని ఈ ప్రక్రియ పాఠశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలువగలదన్నారు. యువ అభ్యాసకాలతో బాధ్యత పౌర కర్తవ్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమని తాము భావిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రక్రియలలో తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వీరిలో అంకితభావంతో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నారని శ్రీమతి భారతి అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టి, కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు తదితరులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

# బారాజ్ పది లక్షల క్యూసెక్కుల నీళ్లకు తట్టుకోని నిలబడ్డది

- కాంగ్రెస్సోళ్లు లక్ష కోట్ల అవినీతి జరిగిందని బద్నాం చేసింద్రు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మహదేవపూర్ జూలై 22 (జనం సాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బారాజ్ ను బిఆర్ఎస్ పార్టీమాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించినారు. బారాజ్ ను సందర్శించి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మేడిగడ్డ బారాజ్ వద్ద ప్రెస్ మీట్ పెట్టి పాత్రికేయుల సమక్షంలో మాట్లాడుతూ. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ స్సోళ్లు కండ్లు తెరవాలని బరాజ్ పది లక్షల క్యూసెక్కుల నీటిని తట్టుకోని నిలబడ్డది. లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని బద్నాం చేసినారు. కానీ ఈనాడు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్లు కుంగిపోతే ప్రాజెక్టు పని అయిపోయిందని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పాలకులు కళ్లు తెరిచి చూడాలని మాజీ ఎమ్మెల్యే నీటి ప్రవాహాన్ని పరిశీలించి బారీ వర్షాలు, వరదల కారణంగా ప్రాజెక్టులోకి బారీగా నీరు వస్తుందని, సుమారు పది లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా అదే స్థాయిలో దిగువకు విడుదల చేసి నీటిని వృధాగా పంపేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు పదిలక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడిన మేడిగడ్డ బ్యారేజ్ చరిత్ర సృష్టిస్తోందన్నారు. మేడిగడ్డ బరాజ్‌లో 85గేట్లు 86 పిల్లర్ల నిర్మాణానికి రూ.3600కోట్లు ఖర్చు అయ్యాయని, అందులో రెండు పిల్లర్లకు క్రాక్ వస్తే లక్ష కోట్ల అవినీతి ఎక్కడ జరిగిందో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కానీ ప్రాజెక్టును ఖాళీ చేసిన తర్వాత భూగర్భజలాలు అడుగంటి పోయి బోర్లు వేస్తే 800ఫీట్లకు పడిపోయిన విషయాన్ని గుర్తించి ప్రాజెక్టు గొప్పతనం రైతులకు అర్థం అయిందని అన్నారు. తెలంగాణకు అన్నం పెట్టేది కాళేశ్వరం ప్రాజెక్టు అని ఆనాడు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని ఆయన గుర్తు చేశారు. పది లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహంలో ఒక్క పిల్లరు కదలలేదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి చూడాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370